నీలగిరి నిత్యపద్యం
ఆటవెలది

నలుగురు మనుజులను నయవంచనము జేసి
వలసినంత దోచ ఫలితమేమి
మరణమొందగాను మనను మోయుటకును
రారు రారు గదర లాభమేమి

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి

RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



సంచిక : 37 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | సోమవారం | 15-06-2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00


## ఇరాన్, అమెరికా డీల్ ఫైనల్

### భగ్గుమన్న ఇరాన్ ప్రజలు



- ఒప్పందానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ఆందోళనలు
- దేశ ప్రయోజనాలను పాలకులు తాకట్టు పెట్టారంటూ నిరసనలు

2

# నేనే రోడ్‌పైకి వస్తా

### వర్షాల పైన రివ్యూ పెట్టి.. నేను సూచనలిచ్చినా మీరు పట్టించుకోలేదు

- వర్షం పడినప్పుడు.. యంత్రాంగమంతా ఫీల్డ్‌లో ఉండాల్సిందే
- మున్సిపల్ - పోలీసు విభాగాల మధ్య సమన్వయం లేదు
- ఇలాగైతే ఎలా... ప్రాజెక్టుల వద్ద అప్రమత్తంగా ఉండండి
- రైతు వేదికల్లో యూరియా ఇవ్వండి
- అధికారులందరికీ సీఎం క్లాస్

వర్షం కురిసిన సమయంలో ట్రాఫిక్ ఉన్నతాధికారుల నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు రోడ్లపైన ఉండాల్సిందేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అవసరమైతే తానే స్వయంగా రోడ్‌పైకి వస్తానని స్పష్టం చేశారు. వర్షం వల్ల ట్రాఫిక్ జామ్ అయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మానవ తప్పిదాల వల్ల సమస్యలు వస్తే సహించబోనన్నారు. ట్రాఫిక్ డిపార్ట్మెంట్‌లో తక్షణమే ఖాళీలు పూర్తి చేయాలని సూచించారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో వర్షాలు, ప్రకృతి విపత్తులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష ఆదివారం సమీక్షించారు. వర్షాల సమయంలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు.


వర్షం వల్ల ట్రాఫిక్ జామ్ అయితే కఠిన చర్యలు తప్పవు



2

## గాల్లో ఢీకొన్న రెండు హెలికాప్టర్లు..

- ఆరుగురు మృతి.. బ్రెజిల్‌లో ఘటన



2

# హామీలు ఏమయ్యాయి?



### రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ప్రశ్నల వర్షం

- రేవంత్ రెండున్నర పాలన డిజాస్టర్
- మీనాక్షికి వెన్నుపోటు పొడిచింది ఆయనే
- సంక్షేమ పథకాలు ఆయన హయాంలో అటకే
- కేసీఆర్ చేసిన అభివృద్ధే ఇప్పటికీ చెరగని సత్యం
- ఖైరతాబాద్ నేతల సమావేశంలో కేటీఆర్

హైదరాబాద్,
సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టి రెండున్నరేళ్లయినా.. ఒక్క పని పూర్తి చేయలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆర్మర్శించారు. ఖైరతాబాద్ జిల్లా కార్యకర్తలకు ఎన్ఎస్ఆర్ పై ఆదివారం నిర్వహించిన శిక్షణ, అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ ప్రభుత్వం గరీబోళ్ల పొట్ట కొట్టిందని ఆరోపించారు. హైడ్రా పేరుతో వందల ఇళ్లను కూలగొట్టి, కుటుంబాలను రోడ్డున పడేశారని వాపోయారు. నాడు కేసీఆర్ రెండున్నర లక్షల మందికి ఇళ్ల పట్టాలిస్తే.. రేవంత్ సర్కారు మాత్రం -మిగతా 2 లో



2

## అమెరికాకు మోడీ విధేయుడైన సేవకుడు!

- ట్రంప్ ఆదేశాలను యథాతథంగా పాటిస్తున్నారు
- భారతీయుల మరణానికి కారణమైన అమెరికా కనీసం క్షమాపణలు చెప్పలేదు
- సార్వభౌమాధికారం ఉన్న ఏ దేశమైనా ఇలాంటి భాషను సహిస్తుందా?
- మోడీపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు

## భారత్‌కు రండి... పెట్టుబడులు పెట్టండి

భారత్ ఇన్నొవేట్స్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మోడీ, మాక్రాన్



2



## సింగరేణిలో దోపిడీదారులకు స్థానం లేదు

- కార్మికుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే క్షమించం
- రాజకీయ స్వార్థం కోసం సింగరేణి ప్రతిష్టను దెబ్బతీస్తారా?
- శ్రీరామ్‌పూర్ ఓపెన్ కాస్ట్ బొగ్గు గని సందర్శనలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఫైర్

హైదరాబాద్,
సింగరేణిలో దోపిడీదారులకు స్థానం లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సింగరేణి కార్మికుల శ్రమను, వారి ఆత్మగౌరవాన్ని తక్కువ చేసి మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలపై ఆయన మరోసారి నిప్పులు చెరిగారు. తమ రాజకీయ స్వార్థం కోసం సింగరేణి సంస్థ ప్రతిష్టను దెబ్బతీసేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సింగరేణి గురించి ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలపై సమాధానం చెప్పేందుకు ఆదివారం నాడు మంచిర్యాల జిల్లాలోని శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ మైనింగ్ ను మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఓపెన్ హౌస్ తనిఖీ నిర్వహించి, వాస్తవాలను వెల్లడించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడారు. సింగరేణి సంస్థపై జరుగుతున్న ప్రచారంలో ఏది నిజం, -మిగతా 2 లో

## రేవంత్ రిజైన్ చేస్తేనే హైదరాబాద్ అభివృద్ధి

- నగర ప్రజలు మిమ్మల్ని గద్దె దింపుతారు
- ఇదే మీ ఫ్యూచర్
- మూడు కార్పొరేషన్లలో బీజేపీ గెలుస్తుంది
- అంబర్‌పేట కార్యకర్తల సమావేశంలో రేవంత్‌రెడ్డిపై బీజేపీ చీఫ్ రాంచందర్‌రావు ఫైర్




హైదరాబాద్,
మున్సిపల్ మంత్రిని దగ్గర పెట్టుకున్న సీఎం రేవంత్ రాజీనామా చేస్తేనే హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందుతుందని బీజేపీ చీఫ్ రాంచందర్‌రావు వ్యాఖ్యానించారు. ప్రతిసారి మా ఎంపీలపై నోరు పారేసుకుంటూ రాజీనామా చేయాలని రేవంత్ అనడంపై ఆయన మండిపడ్డారు. హైదరాబాద్ ప్రజలు మిమ్మల్ని గద్దె దింపుతారని, ఇదే మీ ఫ్యూచర్ అని ఎద్దేవా చేశారు. ఉన్న సిటీని వదిలేసి -మిగతా 2 లో

## 'ఇండియా'పార్టీల్లో అంతర్మథనం

- కాంగ్రెస్ వెన్నుపోటు రాజకీయాలతో ఇప్పటికే దూరమైన డీఎంకే, ఆప్
- రాహుల్ వైఖరితో పార్టీల్లో విసుగు
- 'హగ్' వ్యాఖ్యలపై లెఫ్ట్ గరం గరం



2

## దేశం దశ, దిశను మార్చేది యువతే

- భయం, ద్వేషం లేని భారత్ సీజేపీ లక్ష్యం
- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తప్పించాలి
- ప్రముఖ పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ డిమాండ్
- ఇందిరా పార్క్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ ధర్నా
- డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐతో పాటు యువజన, విద్యార్థి, స్వచ్ఛంద సంస్థల మద్దతు



2



## జోరుగా సాగుతున్న అమరావతి పనులు

- పనులపై జరుగుతున్న విష ప్రచారాన్ని ఆపాలి
- వర్షం వస్తే పనులు ఆగిపోతాయన్న వార్తలను ఖండించిన లోకేష్
- పనుల పురోగతిని చూపిస్తూ 'ఎక్స్' వేదికగా వీడియో విడుదల

అమరావతి
ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో నిర్మాణ పనులు శరవేగంగా, ఎక్కడా విరామం లేకుండా కొనసాగుతున్నాయని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. రాజధాని పనులు ఆగిపోయాయని, చిన్న వర్షానికే మునిగిపోతోందని కొందరు చేస్తున్న విష ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు నిర్మాణ పనుల పురోగతిని -మిగతా 2 లో

# ఇరాన్, అమెరికా డీల్ ఫైనల్

**-భగ్గుమన్న ఇరాన్ ప్రజలు**
**-ఒప్పందానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ఆందోళనలు**
**- దేశ ప్రయోజనాలను పాలకులు తాకట్టు పెట్టారంటూ నిరసనలు**




తెహ్రాన్,
యూఎస్‌తో డీల్ విషయంలో ఇరాన్‌లోని అతివాదులు నిరసన బాట పట్టారు. ఇరాన్ విదేశాంగ శాఖ మంత్రి అరాగ్జీ, పార్లమెంటు స్పీకర్ మొహమ్మద్ ఖాలీబ్ కు వ్యతిరేకంగా నిరసనలకు తెరతీశారు. నేడు ఇరు దేశాల మధ్య శాంతి ఒప్పందం కుదిరే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తో పాటు పాక్ కూడా ప్రకటించడంతో ఇరాన్‌లో నిరసనలు మిన్నంటుతున్నాయి. ఇరాన్ అధికార వర్గాలు మాత్రం ఈ విషయంపై అచితూచి స్పందిస్తున్నాయి. అయినప్పటికీ, తమ దేశ ప్రయోజనాలకు విఘాతం కలిగేలా విదేశాంగ శాఖ మంత్రి, స్పీకర్ యూఎస్‌తో ఒప్పందానికి సిద్ధమవుతున్నారంటూ కొందరు ఇరానియన్లు అగ్గిమీద గుగ్గిలమవుతున్నారు.

**పెద్ద ఎత్తున నిరసన..**
అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం, మషాద్ నగరంలోని విదేశాంగ శాఖ కార్యాలయం ముందు అనేక మంది అతివాదులు పెద్ద ఎత్తున నిరసనకు తెరతీశారు. యూఎస్‌తో ఒప్పందం గురించి మంత్రి అరాగ్జీ ప్రస్తావించిన అనంతరం దేశంలో ఆగ్రహావేశాలు ఉప్పందుకున్నాయి. అనేక మంది అరాగ్జీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆయన దేశానికి తలవంపులు తెచ్చే పని చేశారని, మరణశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. రాజధాని తెహ్రాన్‌తో పాటు అనేక ఇతర ప్రాంతాల్లో నిరసనలు వెల్లువెత్తున్నాయి..

**ఇరాన్ ప్రయోజనాలు దెబ్బతింటాయి..**
యూఎస్‌తో కుదుర్చుకోనున్న ప్రతిపాదిత డీల్‌లో ఇరాన్ ప్రయోజనాలకు రక్షణలు లేవని ఇరాన్‌లోని అతివాద వర్గం ఆరోపిస్తోంది. ఈ డీల్ కుదిరితే హోర్ముజ్ పై ఇరాన్ పట్టుసడలిపోతుందని వారు చెబుతున్నారు. అంతిమంగా ఇరాన్ ప్రయోజనాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డీల్ కోసం అమెరికా చెప్పినట్లులా తలలూపుతున్నారని ఇరాన్ పాలకు వర్గాన్ని తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఈ డీల్ కుదిరాక అమెరికా విధించిన నిర్బంధం తొలిగిపోతుందని అరాగ్జీ ఇటీవల చెప్పారు.

# గాల్లో ఢీకొన్న రెండు హెలికాప్టర్లు..

**ఆరుగురు మృతి.. బ్రెజిల్‌లో ఘటన**



**రియో డి జనీరో**
బ్రెజిల్‌లోని రియోడి జనీరోలో ఆదివారం ఉదయం రెండు హెలికాప్టరు గాల్లో ఢీకొని కూలిపోయాయి. ఈ ప్రమాదంలో ఆరుగురు మృతి చెందారు. ప్రమాదం జరిగిన వెంటనే అత్యవసర సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. హెలికాప్టర్లలో ఒకటి ఎలక్ట్రిక్ వాహనాలు పార్క్ చేసిన ప్రాంతంలో కూలిపోయింది. పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ హెలికాప్టర్లు ఢీకొనడానికి గల కారణాలను తెలుసుకునేందుకు అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.

# హామీలు ఏమయ్యాయి?

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న గూడును కూల్చేసందన్నారు. మోసపూరితమైన హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి.. రెండున్నరేళ్లలో డిజాస్టర్ సీఎంగా నిలిచారని విమర్శలు గుప్పించారు. వృద్ధులు, ఒంటరి మహిళలకు రూ.4వేలు పెన్షన్, రెండు లక్షల ఉద్యోగాలు, ఆడబిడ్డలకు ఇస్తామని రూ.2500 సహాయం ఏమైందని నిలదీశారు. నోరు తెరిస్తే కోటిమంది మహిళలను కోటీశ్వర్లుని చేస్తామని ఉదరగొడుతున్న సీఎం రేవంత్.. ఆ ముచ్చట పక్కకు పెట్టి కనీసం వారిని లక్షాధికారులనైనా చేయాలన్నారు. ఆడబిడ్డలకు ఇస్తామన్న నెలకు రూ.2500 ఆర్థిక సహాయం బకాయిలతో సహా లక్షన్నర రూపాయలు ఇస్తే.. వెంటనే రాజకీయాల నుంచి తప్పుకుంటానని కేటీఆర్ సంచలన ప్రకటన చేశారు.

**మీనాక్షికి సీఎం వెన్నుపోటు..**
నాగేందర్ కు ఓటేస్తే నాకేస్తారని ఖైరతాబాద్ ప్రజలకు బాగా తెలుసన్నారు. అందుకే ఇక్కడి ఓటర్లు దానం నాగేందర్‌ను చూసి ఓటయ్యలేదని, కేసీఆర్ ను చూసి ఓటువేశారన్నారు. మీనాక్షి నటరాజన్ ఇష్యూపై కూడా కేటీఆర్ ఘాటు విమర్శలు చేశారు. ఆమెకు వెన్నుపోటు పొడిచింది సీఎం రేవంత్ రెడ్డని ఆరోపించారు. రేవంత్ అవినీతిపై మీనాక్షి.. రాహుల్ గాంధీకి రిపోర్ట్ ఇచ్చిందని అందుకు ఆమెపై పగపట్టారని, అందుకే బీజేపీకి లీకులిచ్చి రాజ్యసభ పదవి రాకుండా చేశారని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ పాలనకు సగం టైమ్ ముగిసిందన్న కేటీఆర్.. సీఎం ఫస్టాఫ్ సినిమా డిజాస్టర్ గా నిలిచిందన్నారు. రెండున్నరేళ్లకాలంలో హైదరాబాద్ లో ఒక్క అభివృద్ధి పని చేయకపోగా.. ఉన్నవాటినే కూల్చేశారన్నారు. నిజంలా కాలంలో, కేసీఆర్ హయాంలో కట్టిన యూనివర్శిటీలు, ఆసుపత్రులే నేడు ప్రజలకు ఉపయోగపడుతున్నాయన్నారు.

## భారత్‌కు రండి... పెట్టుబడులు పెట్టండి

**- భారత్ ఇన్నొవేట్స్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మోడీ, మాక్రాన్**



నైస్ (ఫ్రాన్స్)
వినూత్న ఆలోచనా ధోరణులకు, ఆవిష్కరణలకు, అభివృద్ధికి భారత్ ఒక గమ్యం వంటిదని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. నైస్‌లో భారత్ ఇన్నొవేట్స్ 2026 కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. "ప్రతి ఒక్క పెట్టుబడిదారుడు, ప్రతి యూనివర్శిటీ, పరిశోధనా సంస్థ, ప్రతి పారిశ్రామికవేత్త అందరూ కూడా భారత్‌కు రావాలని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాను. భారత్‌లో రూపకల్పన చేయండి, భారత్‌లో అభివృద్ధి పరచండి, ప్రపంచం కోసం పరిష్కారాలను సృష్టించండి." అని మోడీ పేర్కొన్నారు. మోడీతో కలిసి ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ద్వైపాక్షిక సంబంధాలు, సాంకేతికత రంగంలో విశ్వాసం, సహకారం అనే అంశాలపై ఇరువురు నేతలు ప్రధానంగా దృష్టి కేంద్రీకరించారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, విదేశాంగ మంత్రి జై శంకర్, నైస్ మేయర్ పాల్గొన్నారు. ప్రధాని మోడీ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, దశాబ్ద కాలం క్రితమే భారత్‌ను సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునే దేశంగా పరిగణించారని, ఇప్పుడు సాంకేతికతను అందించే దేశంగా ఆవిర్భవించిందని చెప్పారు. రోదసీ రక్షణ పరిశ్రమల కార్యకలాపాల గురించి ప్రస్తావిస్తూ, భారత్‌లో ఆవిష్కరణ వ్యవస్థ కోసం తాను పాటు పడినట్లు మోడీ పేర్కొన్నారు.

# నేనే రోడ్‌పైకి వస్తా

**-వర్షం పడినప్పుడు.. యంత్రాంగమంతా ఫీల్డ్‌లో ఉండాల్సిందే**
**-మున్సిపల్ - పోలీసు విభాగాల మధ్య సమన్వయం లేదు**
**-ఇలాగైతే ఎలా... ప్రాజెక్టుల వద్ద అప్రమత్తంగా ఉండండి**
**-రైతు వేదికల్లో యూరియా ఇవ్వండి**
**-అధికారులందరికీ సీఎం క్లాస్**



హైదరాబాద్,
ఈ నెల 1న సమీక్షా సమావేశం నిర్వహించి, వర్షాలపై ముందస్తు సూచనలు ఇచ్చినప్పటికీ ఫలితం లేదని రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 9న వర్షం సమయంలో అధికారులు సరిగా పని చేయలేదని మండిపడ్డారు. వర్షం సమయంలో క్యూర్ ఏరియాలో మునిసిపల్, పోలీస్ అధికారుల మధ్య సమన్వయం లేదని తేల్చి చెప్పారు. వర్షం వచ్చినప్పుడు వాటర్ లాగింగ్ పాయింట్స్, బ్లాక్ స్పాట్స్, ట్రాఫిక్ జామ్ ఏర్పడే ప్రాంతాల డేటా ఆధారంగా పని చేయాలని సూచించారు. విద్యుత్ శాఖ పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని ఆదేశించారు. ఫీల్డ్ లో ఉండని అధికారులపైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

**ప్రాజెక్టుల నిర్వహణకు తక్షణమే నిధులు..**
వర్షాల నేపథ్యంలో ప్రాజెక్ట్ ల దగ్గర పటిష్ట చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టుల నిర్వహణ మ్యానువల్ ప్రకారం జరగాలని, ప్రాజెక్టు సంబంధిత ఇంజనీర్లు కచ్చితంగా దానిని అమలు చేయాల్సిందేనన్నారు. ప్రాజెక్టుల సీఈలు, ఎస్ఈ లు ఈ సీజన్‌లో స్థానికంగా ఉండాల్సిందేనని తేల్చిచెప్పారు. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా ఇంజినీర్లు ప్రాజెక్టులు వదిలి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రాజెక్టుల మెయింటెన్స్, గేట్ల మరమ్మతులకు తక్షణమే నిధులు విడుదల చేస్తామని చెప్పారు. ఇరిగేషన్, మెట్రో వాటర్ బోర్డు, =ఔా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

రైతు వేదికలను యూరియా పంపిణీ కోసం ఉపయోగించుకోవాలన్నారు. రైతు వేదికలో యూరియా పంపిణీ బాధ్యతను స్థానిక అగ్రికల్చర్ అధికారికి అప్పగించాలని చెప్పారు. యూరియా పంపిణీలో రెవిన్యూ సిబ్బందిని భాగస్వామ్యం చేయాలన్నారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ సీవీ ఆనంద్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు జయేష్ రంజన్, వికాస్ రాజ్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, మూడు కార్పొరేషన్ల మున్సిపల్ కమిషనర్‌లు కర్ణన్, సృజన, వినయ్ క్రిష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్‌లు సజ్జనార్, రమేష్ రెడ్డి, సుమతి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, సీఎంఓ అధికారులు, ఇరిగేషన్, అగ్రికల్చర్, ఆర్ అండ్ బీ, జలమండలి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సింగరేణిలో దోపిడీదారులకు స్థానం లేదు

(మొదటి పేజీ తరువాయి)

ఏది అబద్ధమనే వాస్తవాలను ప్రజలముందుకు తీసుకురావాలనే ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. బీఆర్ఎస్ నాయకుల వ్యక్తిగత ప్రయోజనాలు, స్వార్థ ప్రయోజనాల కోసమే అసత్యాలు మాట్లాడుతున్నారన్నారు. రాజకీయంగా మాట్లాడాల్సిన అవసరం లేదన్నారు. ?ప్రజా ప్రభుత్వం చెప్పేది కేవలం నిజాలు మాత్రమేనని, ఆ నిజాన్ని ప్రజల ముందు ఉంచడమే తమ బాధ్యతని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.
సింగరేణి సంస్థ అభివృద్ధిలో కార్మికుల చెమట, కఠోర శ్రమ దాగి ఉన్నాయని, వారి ఆత్మగౌరవాన్ని అపహాస్యం చేసేలా ఎవరు మాట్లాడినా సహించేది లేదు. సింగరేణి యాజమాన్య నిబద్ధతను, సంస్థలోని పారదర్శక విధానాలపై బీఆర్ఎస్ నాయకులు అసత్యాలను ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రానికి మకుటాయమానమైన సింగరేణి సంస్థను అభాసుపాలు చేయాలనే తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారు. బీఆర్ఎస్ నాయకులు కేంద్రానికి లేఖలు రాయడం సత్యదూరంగా ఉన్నాయి. ?సొంత రాజకీయ ప్రయోజనాల కోసం తెలంగాణ భవిష్యత్తును, సింగరేణి సంస్థను వాడుకోవడం సరికాదు అని భట్టి హెచ్చరించారు.

**ఇది ప్రజల ఆస్తి..**
?సింగరేణి కేవలం ఒక సంస్థ మాత్రమే కాదు. ఇది తెలంగాణ ప్రజల ఆస్తి. ఇక్కడి వనరులు, ఈ వ్యవస్థ, ఈ శక్తి అంతా ప్రజల నుంచి వచ్చిందే. ఇది ఎప్పటికీ ప్రజలకే చెందుతుంది. ??సింగరేణి సంస్థపై దోపిడీదారులు, దేగలు కన్నెత్తి చూసేందుకు కూడా భయపడేలా ప్రజా ప్రభుత్వం అత్యంత ఖచ్చితత్వంతో పని చేస్తుంది. రాజకీయ అవసరాల కోసం సంస్థను వాడుకోవాలని చూస్తే ఊరుకోం. భవిష్యత్తులోనూ సింగరేణి అత్యంత పారదర్శకంగా ముందుకు సాగుతుంది అని డిప్యూటీ సీఎం భట్టి స్పష్టం చేశారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తి, నిల్వలు, రవాణా ప్రక్రియలో పూర్తి పారదర్శకతను ప్రజలకు తెలియజెప్పడమే ప్రజా ప్రభుత్వం బాధ్యతన్నారు. మైన్ పరిసరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడంతో పాటు అక్కడ అమలు అవుతున్న భద్రతా ప్రమాణాలు, బొగ్గు రవాణాకు సంబంధించిన లెక్కలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ?శ్రీరాంపూర్ ఓసీ మైన్ నిర్దేశించుకున్న లక్ష్యాల ప్రకారం మరో 28 సంవత్సరాల పాటు ఇక్కడ బొగ్గు ఉత్పత్తి కొనసాగే అవకాశం ఉందని తెలిపారు. ?సింగరేణి సంస్థలో జరుగుతున్న ప్రతి ప్రక్రియ అత్యంత ఆధునికంగా, కంప్యూటరైజ్డ్ విధానంలో పారదర్శకంగా సాగుతోందని వివరించారు.

# అమెరికాకు మోడీ విధేయుడైన సేవకుడు!

**- ట్రంప్ ఆదేశాలను యథాతథంగా పాటిస్తున్నారు**
**-భారతీయుల మరణానికి కారణమైన అమెరికా కనీసం క్షమాపణలు చెప్పలేదు**
**-సార్వభౌమాధికారం ఉన్న ఏ దేశమైనా ఇలాంటి భాషను సహిస్తుందా?**
**- మోడీపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు**



**న్యూఢిల్లీ:**
ఒమన్ తీర ప్రాంతంలో అమెరికా జరిపిన దాడుల్లో ముగ్గురు భారతీయ నావికులు మృతిచెందిన ఘటన దేశంలో రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. ఈ దాడులపై విచారం వ్యక్తం చేయకపోగా, భారత్‌ను ఉద్దేశించి అమెరికా హెచ్చరికలు జారీ చేయడాన్ని కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ తీవ్రంగా తప్పుపట్టారు. ప్రధాని నరేంద్ర మోడీ ఒక విధేయుడైన సేవకుడిలా అమెరికా ఆదేశాలను పాటిస్తున్నారంటూ తీవ్ర విమర్శలు చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ పోస్టు చేశారు. "ముగ్గురు భారతీయులు మరణానికి కారణమైన అమెరికా కనీసం క్షమాపణలు కూడా చెప్పలేదు. పైగా ఆదేశాలు జారీ చేస్తోంది. అమెరికా సైనిక ఆదేశాలను తక్షణమే పాటించాలని, ఎలాంటి ఉల్లంఘనను తాము సహించబోమని అమెరికా అంటోంది. సార్వభౌమాధికారం ఉన్న ఏ దేశమైనా ఇలాంటి భాషను సహిస్తుందా? కానీ ప్రధాని మోడీ మాత్రం విధేయుడైన సేవకుడిలా అమెరికా ఆదేశాలను పాటిస్తున్నారు. లోపభూయిష్టమైన ప్రధాని పాలనలో, భారతీయుడిగా ఉండటం అంటే దయనీయమైన దుస్థితిని ఎదుర్కోవడం. విదేశీ శక్తులు మన పౌరులను చంపుతున్నాయి. మన ప్రభుత్వం ఒక విధేయుడైన సేవకుడిలా తలవంచి ఆదేశాలను పాటిస్తుంది." అని – రాహుల్ గాంధీ, అన్నారు మరోవైపు, ఒమన్ తీర ప్రాంతానికి సమీపంలో ఉన్న ఓ చమురు ట్యాంకర్‌లో అనారోగ్యంతో మృతి చెందిన భారతీయ నావికుడు నిశాంత్ ఉగ్రనాథన్ మృతదేహాన్ని వెంటనే స్వదేశానికి తీసుకురావాలని రాహుల్ డిమాండ్ చేశారు. అతడి మృతదేహం కుళ్లిపోయేవరకి వచ్చిందని, మీ సెలెష్యల్ భారత కెప్టెన్ చెప్పినట్లు పేర్కొన్న ఒక పోస్టును రాహుల్ ట్యాగ్ చేశారు. ఒమన్‌లోని డ్రై పోర్టులో నిలిచి ఉన్న ఒక నౌకలో వైద్యపరమైన సమస్యల కారణంగా అతడు మరణించినట్లు మస్కట్‌లోని భారత రాయబార కార్యాలయం పేర్కొంది. అతని పార్థివ దేహం ప్రస్తుతం డ్రై పోర్టులోని నౌకలోనే ఉందని, త్వరగా భారతదేశానికి తీసుకురావడానికి అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపింది. నౌకా యజమాన్య సంస్థతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని, సంబంధిత భాగస్వాములతోందరితో సమన్వయం చేస్తున్నామని చెప్పింది.

## రేవంత్ రిజైన్ చేస్తేనే హైదరాబాద్ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

ఫ్యూచర్ సిటీపై పడ్డారన్నారు. ఆదివారం నిర్వహించిన అంబర్‌పేట కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు. మూడు కార్పొరేషన్లలో బీజేపీ గెలుస్తుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలతో విసిగిపోయిన నగర ప్రజలు నిజమైన మార్పు, సుపరిపాలన కోసం బీజేపీనే ఏకైక ఆశగా చూస్తున్నారన్నారు

**మదర్ ఆఫ్ ఆల్ లైస్‌గా తెలంగాణ..**
మూడు కార్పొరేషన్ల పరిధిలో కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లాలి. కాంగ్రెస్ నాయకులు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు. రెండున్నరేళ్లలోనే వ్యతిరేకత వచ్చింది. రాష్ట్రంలో ఏ వర్గం సంతోషంగా లేదు. ప్రజలకు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. మదర్ ఆఫ్ ఆల్ లైస్‌గా తెలంగాణ మారింది. దేశంలోనూ అదే మాదిరిగా అబద్ధాలు ఆడుతున్నారు అని రాంచందర్‌రావు ఫైరయ్యారు.

## దేశం దశ, దిశను మార్చేది యువతే



హైదరాబాద్
దేశం దిశ, దశను మార్చేది యువతేనని ప్రముఖ పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ అన్నారు. నీట్‌లో జరిగిన అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంధ్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఆదివారం హైదరాబాద్‌లోని ధర్నాచౌక్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. నగరంలోని జరిగిన సభలో వాంగ్‌చుక్ మాట్లాడుతూ సీజేపీ ఒక రాజకీయ వేదిక కాదనీ, ప్రతి భారతీయుడిని మేల్కొల్పడమే దాని ప్రాథమిక లక్ష్యమని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిద్దే సంస్థల్లో వ్యవస్థాగత సమస్యలు సరిదిద్దడంతో పాటు పారదర్శకత, జవాబుదారీ తనం ఉండేలా చూడడంపై దేశం దృష్టి పెట్టాలన్నారు. ప్రధానమంత్రితో సహా ప్రతి ఒక్కరూ జవాబుదారీగా ఉండాలని తెలిపారు. 17 లక్ష?ల మంది విద్యార్థుల జీవితాల తో చెలగాటమాడి, ఐదుగురి మరణానికి కారణమైన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనీ, లేదంటే ఎన్డీఏ సర్కార్ ఆయనను మంత్రి పదవి నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. ప్రజల గొంతులు అణచివేయకుండా, పౌరులు నిర్భయంగా తమ అభిప్రాయాలు వ్యక్తం చేసేలా దేశంలో పరిస్థితులు ఉండాలన్నారు. భయం, ద్వేషం లేని(ముక్త్ ) భారతే సీజేపీ లక్ష్యమని చెప్పారు. కేబీఆర్ పార్క్, మూసీ పరిరక్షణ కోసం తెలంగాణలో జరుగుతున్న పోరాటాలను ఆయన ప్రశంసించారు. 50 ఏండ్ల క్రితం సింగపూర్ దేశం ఇండియాతో పోల్చితే అత్యంత దిగువన ఉండేదని గుర్తు చేశారు.

## జోరుగా సాగుతున్న అమరావతి పనులు

(మొదటి పేజీ తరువాయి)

చూపిస్తూ ఆయన తన 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతాలో ఒక వీడియోను పోస్ట్ చేశారు. "అమరావతిలో పనులు ఏమాత్రం ఆగడం లేదు. వర్షం కురిస్తే మునిగిపోయిందంటూ కొందరు ప్రచారం చేస్తున్నారు. కానీ, నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. రాజధానిలో ఐకానిక్ టవర్లు, అసెంబ్లీ, హైకోర్టు, ప్రధాన రహదారులు, రిజర్వాయర్ల పనులు వేగంగా జరుగుతున్నాయి. వీటితో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం నిర్మిస్తున్న టవర్లు, మంత్రుల బంగళాల నిర్మాణాలు కూడా చురుగ్గా సాగుతున్నాయి. ఇకనైనా విష ప్రచారాన్ని ఆపండి" అని చెప్పిన ఓ వీడియోను మంత్రి లోకేష్ 'ఎక్స్' ద్వారా పంచుకున్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను వీడియో రూపంలో ప్రజల ముందు ఉంచి, అమరావతిపై జరుగుతున్న దుష్ప్రచారానికి మంత్రి లోకేష్ గట్టిగా బదులిచ్చారు.

## 'ఇండియా'పార్టీల్లో అంతర్మథనం

**కాంగ్రెస్ వెన్నుపోటు రాజకీయాలతో ఇప్పటికే దూరమైన డీఎంకే, ఆప్**
**రాహుల్ వైఖరితో పార్టీల్లో విసుగు**
**'హగ్' వ్యాఖ్యలపై లెఫ్ట్ గరం గరం**



న్యూఢిల్లీ
: కేంద్రంలో బీజేపీని గద్దె దించడమే లక్ష్యంగా ఏర్పాటైన ప్రతిపక్ష ఇండియా కూటమి బీటలు వారుతున్నది. కాంగ్రెస్ వైఖరితో మిత్రపక్షాల్లో అంతర్మథనం మొదలైంది. ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ వైఖరి బీజేపీకి లబ్ధి చేకూర్చేలా ఉన్నదని కూటమి పార్టీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. కాంగ్రెస్ 'వెన్నుపోటు' రాజకీయాలతో ఇప్పటికే కూటమికి డీఎంకే, ఆప్ దూరమయ్యాయి. తాజాగా రాహుల్ చేసిన 'హగ్' వ్యాఖ్యలపై సీపీఎం ఫైర్ అయింది. కేరళలో రాజకీయ వైరుధ్యం కారుణంగా ఆ రాష్ట్ర మాజీ సీఎం విజయన్‌ను ఆలింగనం చేసుకోలేనన్న రాహుల్ వ్యాఖ్యలపై ఆ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. రాహుల్ వైఖరి కూటమి ఐక్యతను దెబ్బతీసేలా ఉన్నదని విజయన్ మండిపడ్డారు. 'ప్రధాని మోదీని రాహుల్ ఆలింగనం చేసుకున్న ఫొటోలు ఇంటర్నెట్ అంతటా ఉన్నాయి. ఆయన ఎవర్ని ఆలింగనం చేసుకుంటారన్న దానిపై నాకు వ్యక్తిగతంగా ఎలాంటి అభ్యంతరం లేదు. ఆ వ్యాఖ్యల వెనుక ఉన్న రాజకీయ ఉద్దేశమే ముఖ్యం. ఇండియా కూటమి పట్ల ఆయన వైఖరిని ఇవి ప్రతిబింబిస్తున్నాయి' అని పేర్కొన్నారు.

## ఉత్తమ శాస్త్రవేత్త అవార్డు అందుకున్న డా. మేకల శంకర్



**పెద్దపల్లి, జూన్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 62వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా తేలుకుంట గ్రామానికి చెందిన డా. మేకల శంకర్‌కు డా. బి.ఆర్. అంబేద్కర్ ఉత్తమ ప్రతిభ శాస్త్రవేత్త అవార్డు అందించారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు సమక్షంలో జస్టిస్ సుదర్శన్ రెడ్డి, ప్రొఫెసర్ మధుర స్వామినాథన్ చేతుల మీదుగా ఈ అవార్డు ప్రదానం జరిగింది. నేలల ఆరోగ్యం, సహజ వనరులు, పర్యావరణ పరిశోధనల్లో శంకర్ చేసిన కృషిని గుర్తించి ఈ అవార్డు అందజేశారు.డా.మేకల శంకర్‌ను రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు సహా పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందించారు. జిల్లాలో యువత వ్యవసాయ సాంకేతిక విద్య వైపు మరింతగా మొగ్గుచూపాలని నాయకులు ఆకాంక్షించారు.డా.మేకల శంకర్ అవార్డు అందుకోవడం జిల్లాకు గర్వకారణమని ప్రజలు పేర్కొన్నారు.

## మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడిగా జడల సురేందర్



**పెద్దపల్లి, జూన్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం ఎన్నికల్లో 23వ వార్డు కౌన్సిలర్ జడల సురేందర్ ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలోని ఆర్ఆర్ గార్డెన్‌లో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది.ఫలితాల అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు పుట్టం పురుషోత్తం పటేల్ నియామక పత్రాన్ని అందజేసి అభినందించారు. ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపులు అన్ని రంగాల్లో రాణించే సత్తా కలిగినవారని, ప్రస్తుతం జనగణనలో వారి సంఖ్యను తక్కువగా చూపడం సామాజిక, రాజకీయ వాటాను దెబ్బతీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన గణాంకాలను ప్రభుత్వానికి అందించేందుకు యువకులు ఇంటింటి వివరాలు సేకరించాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో మున్నూరు కాపులకు సముచిత వాటా సాధించేందుకు సంఘం ఐక్యంగా పోరాడాలని, జిల్లా కేంద్రంలో కమ్యూనిటీ హాల్, పేద విద్యార్థుల కోసం ప్రత్యేక హాస్టల్ ఏర్పాటు చేయడమే తక్షణ లక్ష్యమని ఆయన తెలిపారు. నూతన అధ్యక్షుడు జడల సురేందర్ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, కుల ఐక్యత కోసం నిరంతరం శ్రమిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య, కార్యదర్శి ఇసంపల్లి వెంకన్న పటేల్, మల్క రామస్వామి, ఎలువాక రాజయ్య, అమిరిశెట్టి రామస్వామి, ఆకుల మహేందర్, గంట రమేష్, వునుకొండ శ్రీధర్ పటేల్, విజయలక్ష్మి, హరి శంకర్, ఆకుల వివేక్ పటేల్, పూదరి మహేందర్ తదితరులు పాల్గొని నూతన అధ్యక్షుడిని శాలువాలతో సన్మానించారు.సంఘటిత శక్తితోనే రాజకీయ ప్రయోజనాలు సాధ్యమని నాయకులు స్పష్టం చేశారు.

## ఎలిగేడు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఏలేటి వెంకట్ రెడ్డి

**ఎలిగేడు, జూన్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



ఎలిగేడు మండల సర్పంచుల ఫోరం ఎన్నికలు ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో ఏలేటి వెంకట్ రెడ్డిను ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కప్పల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా పల్లెర్ల వెంకటేష్ గౌడ్, కోశాధికారిగా మద్దెల రమాదేవి సంపత్ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా మండలంలోని సర్పంచులు దుగ్గాల వాణి గోపాలరావు, కవ్వంపల్లి బాపయ్య, గోపు రజిత లక్ష్మారెడ్డి, రంగు లత శ్రీనివాస్, సిద్ధి తిరుపతి, మారం కొమురయ్య, దేవరనేని జమున వేణు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.ఎన్నికల అనంతరం కొత్తగా బాధ్యతలు చేపట్టిన అధ్యక్షుడు ఏలేటి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, సర్పంచుల సమస్యలు, గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఫోరం సమిష్టిగా కృషి చేస్తుందని తెలిపారు.

## యెమెన్ స్పైడర్ మ్యాన్ మృతి

**సనా, జూన్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
యెమెన్ స్పైడర్ మ్యాన్‌గా గుర్తింపు పొందిన అల్ ఖఖా ఇబ్న్ అంతర్ ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఈ విషయాన్ని ఆ దేశ అధికారులు ధృవీకరించారు. 30 ఏండ్ల అంతర్ ఇప్పటికే ఎన్నో పెద్ద కొండలను సునాయాసంగా ఎక్కి గుర్తింపు పొందాడు. అతను ధాలేలోని దక్షిణ ప్రాంతంలో ఉండే హర్దా దామ్ అనే అగ్నిపర్వతం కొండను ఎక్కేందుకు ప్రయత్నించాడు.ఎక్కుతున్నప్పుడు ఎడమ చేయి గాల్లో విడిచిపెట్టి విన్యాసాలు చేశాడు. ప్రమాదవశాత్తు కుడిచేయి పట్టు కోల్పోవడంతో 393 అడుగుల లోతున్న అగ్నిపర్వతం బిలంలో పడిపోయి చనిపోయాడు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. అతను ఎలాంటి రక్షణ పరికరాలు లేకుండా ఎక్కడంతో ప్రాణాలు కోల్పోయినట్టు అధికారులు తెలిపారు.

## నూతన పోలీస్ స్టేషన్ల స్థలాల పరిశీలన



**పెద్దపల్లి, జూన్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పెద్దపల్లి నియోజకవర్గంలో మంజూరైన ఎలిగేడు పోలీస్ స్టేషన్, పెద్దపల్లి మహిళా, రూరల్ మరియు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లకు స్వంత భవనాల నిర్మాణానికి అనువైన స్థలాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాతో కలిసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన భద్రతా సేవలు అందించేందుకు కొత్త పోలీస్ స్టేషన్ల ఏర్పాటు అవసరమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకకాలంలో నాలుగు స్టేషన్లు మంజూరు చేయడం గర్వకారణమని అన్నారు. స్థలాల ఎంపికపై సమగ్ర నివేదికను సోమవారం సాయంత్రం లోపు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.నూతన పోలీస్ స్టేషన్లతో ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువవుతాయని, శాంతిభద్రతల పరిరక్షణలో ఇది కీలకమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో గంగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మున్సిపల్ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, కౌన్సిలర్లు, సర్పంచులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.నూతన పోలీస్ స్టేషన్ల నిర్మాణం ప్రజా భద్రతకు మరింత బలాన్నిస్తుందని నాయకులు తెలిపారు.

## డిజిటల్ విధానంతో బీఎల్‌ఓ-2లకు శిక్షణ తరగతులు



**కరీంనగర్, జూన్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్**
: కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బూత్ లెవల్ ఏజెంట్లు కోసం ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణపై ఆదివారం సీతారాంపూర్ పీఎం కన్వెన్షన్‌లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. నియోజకవర్గంలోని 390 బూత్‌లకు చెందిన వందలాది ఏజెంట్లు పాల్గొన్న ఈ శిక్షణలో ఆధునిక డిజిటల్ విధానాన్ని వినియోగించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రతి ఏజెంట్‌కు ఈ-రిజిస్ట్రేషన్ ద్వారా ప్రత్యేక గుర్తింపు కార్డులు అందజేసి, వాటిలో క్యూఆర్ కోడ్ సదుపాయం కల్పించారు. భారీ ఎల్ఈడీ స్క్రీన్లపై ప్రెజెంటేషన్లు ప్రదర్శించి ఓటరు జాబితా సవరణ ప్రక్రియను సులభంగా అర్థమయ్యేలా చేశారు.ఈ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, పీసీసీ ఉపాధ్యక్షుడు నమిండ్ల శ్రీనివాస్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ తదితరులు హాజరయ్యారు. మాస్టర్ ట్రైనర్ నమిండ్ల శ్రీనివాస్ బీఎల్‌ఓ-2లకు ఓటరు జాబితా సవరణలో అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రతి ఓటును రక్షించేందుకు కార్యకర్తలు సైనికుల వలె అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. డిజిటల్ విధానంలో నిర్వహించిన ఈ శిక్షణ బీఎల్‌ఓ-2లకు ఆదర్శంగా నిలిచింది.

## ఘనంగా విద్యా పురస్కారాల మహోత్సవం

**అమ్రాబాద్, జూన్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట విద్యా చరిత్రలో సువర్ణ అధ్యాయం రాశారు. నియోజకవర్గ పరిధిలో 9వ, 10వ తరగతుల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన 188 మంది మెరిట్ విద్యార్థులకు ఘనంగా పురస్కారాలు అందజేశారు. తుమ్మనపేట గ్రామానికి చెందిన సినీ నటుడు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న దంపతుల దాతృత్వంతో ఈ కార్యక్రమం జరిగింది. అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా విద్యార్థులకు చెక్కులు పంపిణీ చేశారు. టాప్ విద్యార్థులకు ?10,116, ద్వితీయ స్థానం పొందిన వారికి ?5,116 నగదు బహుమతులు అందజేశారు.ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు సరైన ప్రోత్సాహం అందిస్తే వారు ఆకాశమే హద్దుగా రాణిస్తారని, సొంత ఊరిపై ప్రేమతో విద్యార్థుల చదువుకు అండగా నిలిచిన విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నకు అభినందనలు తెలిపారు. నూతన వధూవరుల ఉదారతకు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రోత్సాహకంతో విద్యార్థులు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తల్లిదండ్రులు ఆకాంక్షించారు.188 మంది మెరిట్ విద్యార్థులకు అందించిన పురస్కారాలు అచ్చంపేట విద్యా రంగానికి కొత్త ఉత్సాహాన్ని నింపాయి.

## అమావాస్య భయంతో పాఠశాలలకు వెనుకంజ

**పాలకుర్తి, జూన్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**





వేసవి సెలవులు ముగియడంతో సోమవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. పాఠశాలల్లో పుస్తకాలు, మధ్యాహ్న భోజన సరుకులు సిద్ధం చేసి, ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించి కొత్త అడ్మిషన్లు కూడా తీసుకున్నారు.అయితే సోమవారం అమావాస్య కావడంతో పాలకుర్తి మండలంలో తల్లిదండ్రులు పిల్లలను బడికి పంపడంలో వెనుకంజ వేస్తున్నారు. తెలంగాణ ప్రాంతంలో అమావాస్యను అశుభదినంగా భావించే సంప్రదాయం కారణంగా చిన్నపిల్లలను కొత్తగా చేర్పించేవారు, పాఠశాలలు మారేవారు, పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు కూడా సోమవారం పంపించబోమని తేల్చి చెబుతున్నారు. మంగళవారం కూడా అశుభదినంగా భావించే వారు ఉండటంతో, పిల్లలు బడిబాట పట్టేది బుధవారం నుంచే అని తల్లిదండ్రులు అంటున్నారు. ఉపాధ్యాయులు మాత్రం విద్యార్థుల రాక కోసం పాఠశాలలను శుభ్రం చేసి సిద్ధంగా ఉంచారు.అమావాస్య భయం కారణంగా పాఠశాల ప్రారంభం ఆలస్యమవుతుందనే పరిస్థితి ఏర్పడింది.

## విద్యాభిమానంతో విద్యార్థులకు ఉచిత వాహనం ఏర్పాటు



**ఖానాపూర్, జూన్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి విద్యాభిమానంతో ముందుకు వచ్చి, జడ్పీహెచ్ఎస్ మరియు ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న దూర ప్రాంత విద్యార్థుల కోసం టాటా మ్యాజిక్ వాహనాన్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వం పాఠశాలలకు అనేక సదుపాయాలు కల్పిస్తున్నప్పటికీ, ఇంకా కొన్ని గ్రామాల్లో అరకొర వసతులు ఉన్న నేపథ్యంలో స్థానిక నాయకులు, విద్యాభిమానులు తమ వంతు కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో సర్పంచ్ ప్రశాంత్ రెడ్డి స్పందించి వాహనం అందించడం గ్రామ ప్రజల్లో హర్షం కలిగించింది.విద్యార్థుల చదువుల కోసం సర్పంచ్ చేసిన ఈ ఉదారతను ప్రజలు అభినందిస్తున్నారు.

## పాఠశాలల పునఃప్రారంభం ముందే వసతులు పూర్తి చేయాలని ప్రజల డిమాండ్

**ఖానాపూర్, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



జూన్ 15న రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యాశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచనలు జారీ చేశారు. తరగతి గదులు, టాయిలెట్లు, వంటశాలలు, త్రాగునీటి ట్యాంకులు, విద్యుత్ సదుపాయాలు, భవనాల మరమ్మతులు, కాంపౌండ్ వాల్ పనులు, మధ్యాహ్న భోజన ఏర్పాట్లు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, దుస్తులు, సిఎం కిట్లు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.అయితే, ఇంకా కొన్ని పాఠశాలల్లో భవనాలు శిథిలావస్థలో ఉండటం, పుస్తకాలు, దుస్తులు పూర్తిగా అందకపోవడం, మరమ్మతులు పూర్తి కాకపోవడం వంటి సమస్యలు కొనసాగుతున్నాయి. ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించి కొత్త అడ్మిషన్లు పెంచేందుకు కృషి చేస్తున్నప్పటికీ, అరకొర వసతులతోనే పాఠశాలలు ప్రారంభం అవుతున్నాయి.ఉపాధ్యాయ సంఘాలు, తల్లిదండ్రులు, ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతూ, పాఠశాలలకు అవసరమైన నిధులు సమకూర్చి పనులు సకాలంలో పూర్తి చేయాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.పాఠశాలల పునఃప్రారంభం ముందు వసతులు పూర్తి చేయాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ఫ్లైట్ స్పీకర్ బాక్స్‌లో రూ.4 కోట్ల బంగారం

### అహ్మదాబాద్ విమానాశ్రయంలో ఇండిగో విమానం నుంచి స్వాధీనం

**అహ్మదాబాద్**



కస్టమ్స్ అధికారులు అహ్మదాబాద్ విమానాశ్రయంలో ఇండిగో విమానం స్పీకర్ బాక్స్ లోపల దాచిన రూ.4.26 కోట్ల విలువైన బంగారాన్ని శుక్రవారం సీజ్ చేశారు. దుబాయ్ నుంచి వచ్చిన 6ఇ-1478 విమానంలో తనిఖీల సందర్భంగా ఫ్లైట్ ఇంజినీర్ల సాయంతో విమానం ముందు వైపు ఉన్న మరుగు దొడ్డి దగ్గర ఉన్న స్పీకర్ బాక్స్ లోపల నల్లని ప్లాస్టిక్ టేప్‌తో సీల్ చేసిన రెండు చిన్న సంచులను కస్టమ్స్ అధికారులు గుర్తించారు.

# బాయిబాట కార్యక్రమం విజయవంతం చేయాలి

**- జిల్లా ఇన్‌చార్జ్ సలేంద్ర కొమరయ్య**




**పెద్దపల్లి, జూన్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో నిర్వహించనున్న బాయిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఇన్‌చార్జ్ సలేంద్ర కొమరయ్య యాదవ్ పిలుపునిచ్చారు. జిల్లా ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం మీడియాతో మాట్లాడుతూ, ఈ నెల 17న గోదావరిఖనిలో, 18న కరీంనగర్‌లో, 19న మంథని, పెద్దపల్లి, ధూళికట్ట ప్రాంతాల్లో కల్వకుంట్ల కవిత పర్యటించనున్నారని తెలిపారు. సింగరేణి కార్మికులతో నేరుగా సమావేశమై వారి సమస్యలను తెలుసుకుంటారని చెప్పారు.జిల్లాలో జెండా పండుగలను నిర్వహిస్తూ, పార్టీ పాంచజన్యంలో ప్రకటించిన పథకాలను ప్రజలకు వివరిస్తారని, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో రాష్ట్ర పరిశీలకుడు పడాల మనోజ్ గౌడ్, హెచ్‌ఎంఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎల్ వెంకట్, మంథని ఇన్‌చార్జ్ బొల్లం బుమేష్, నాయకులు బొంకురి సుభాష్, కల్వల తిరుపతి, సీహెచ్ హనుమాండ్లు, వంశీ, నాగరాజు, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.జిల్లా ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని బాయిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు.

## దళిత ఉద్యోగిపై దాడి చేసిన నిందితుడిని అరెస్ట్ చేయాలని డిమాండ్



**పెద్దపల్లి, జూన్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

జూలపల్లి మండలం తొగర్రాయి గ్రామ పంచాయతీ కార్యదర్శి, దళిత ఉద్యోగి అనంతుల అచ్చయ్యపై జరిగిన దాడిని ఆల్ ఇండియా దళిత సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు.బీజేపీ జూలపల్లి మండల అధ్యక్షుడు కొప్పుల మహేష్‌ను వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగి విధులు నిర్వహిస్తున్న సమయంలో దాడి చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు.జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తూ, ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని కోరారు. బాధితుడికి పూర్తి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపెల్లి బాపయ్య, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పాటకుల మహేష్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపెల్లి అశోక్, సీనియర్ నాయకులు బోపెల్లి మమేష్, దొడ్డెబాపు, ఎరవెల్లి సురేందర్‌రాజు, జిల్లెల ప్రశాంత్, పోతుల ప్రవీణ్, మోదుంపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.దళిత ఉద్యోగిపై దాడి చేసిన నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలని సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

## ఉమామహేశ్వర స్వామి దర్శించుకున్న కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



**అమ్రాబాద్, జూన్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ కుటుంబ సభ్యులతో కలిసి అచ్చంపేట మండలం రంగాపూర్‌లోని శ్రీశైల ఉత్తర ద్వారం ఉమామహేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించారు.ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, గణపతి పూజ, ఉమాదేవి కుంకుమార్చన, స్వామివారి అభిషేకం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేసి ఆలయ విశిష్టతను వివరించారు. స్వామివారి శేష వస్త్రంతో కలెక్టర్‌ను సన్మానించి వేద ఆశీర్వచనం పలికారు.కలెక్టర్ కుటుంబంతో కలిసి పాపనాశనం తీర్థాన్ని దర్శించి, ఆలయ పరిసర ప్రాంతాల ఆహ్లాదకర వాతావరణాన్ని కొనియాడారు. అనంతరం నిత్య అన్నదాన సత్రంలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, పోలీస్ అధికారులు, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బీరం మాధవరెడ్డి, కమిటీ సభ్యులు పవన్ కుమార్, ముఖ్య అర్చకులు వీరయ్య శాస్త్రి, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.కలెక్టర్ దర్శనంతో ఆలయ పరిసర ప్రాంతంలో భక్తి వాతావరణం నెలకొంది.

# బడి బాట.. భవిష్యత్తు వైపు తొలి అడుగు

## పెద్దలు పనికి.. పిల్లలు బడికి



విద్య అనేది ప్రతి చిన్నారి హక్కు. సమాజ పురోగతికి, దేశాభివృద్ధికి అక్షరాస్యతే బలమైన పునాది. అలాంటి విద్యను ప్రతి చిన్నారికి చేరువ చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన 'బడి బాట' కార్యక్రమం మరోసారి గ్రామీణ ప్రాంతాల్లో విద్యా చైతన్యాన్ని నింపుతోంది. పాఠశాలలు పునఃప్రారంభమైన వేళ, చిన్నారుల అడుగులు అక్షరాల వైపు మళ్లడం ఆనందాన్ని కలిగిస్తుండగా, ప్రతి బిడ్డను బడికి చేర్చాలనే సంకల్పానికి ఈ కార్యక్రమం ప్రతీకగా నిలుస్తోంది. వేసవి సెలవుల అనంతరం బడి గంట మోగగానే పుస్తకాల సంచులు భుజాన వేసుకుని, కొత్త ఆశలతో పాఠశాలల వైపు అడుగులు వేస్తున్న చిన్నారుల దృశ్యాలు ప్రతి గ్రామాన్ని చదువుల పండుగలా మారుస్తున్నాయి. స్నేహితులతో కలిసి నవ్వులు చిందిస్తూ, ఉత్సాహంగా తరగతి గదుల్లోకి అడుగుపెడుతున్న విద్యార్థులు రేపటి భారత భవితకు ప్రతిరూపాలుగా కనిపిస్తున్నారు. వారి కళ్లలో మెరిసే ఆశలు, కలలు సమాజానికి స్ఫూర్తినిస్తున్నాయి.

'పెద్దలు పనికి.. పిల్లలు బడికి' అనే నినాదం కేవలం ఒక ప్రచార వాక్యం కాదు. అది బాల్యాన్ని కాపాడే సామాజిక బాధ్యతకు ప్రతీక. కుటుంబ పోషణ బాధ్యత పెద్దలపై ఉండాలి గానీ, పిల్లల భుజాలపై కాదు. చిన్న వయసులో పనుల్లో నిమగ్నం చేయడం వల్ల వారి బాల్యం, ఆరోగ్యం, విద్య, భవిష్యత్తు అన్నీ ప్రమాదంలో పడతాయి. అందుకే బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించడం సమాజం ముందున్న అత్యవసర కర్తవ్యంగా మారింది. నేటికీ ఆర్థిక సమస్యలు, అవగాహన లోపం, కుటుంబ పరిస్థితుల కారణంగా కొందరు చిన్నారులు విద్యకు దూరమవుతున్నారు. పాఠశాల గడప దాటాల్సిన చేతులు పనిముట్లను పట్టుకోవాల్సిన పరిస్థితులు ఇంకా అక్కడక్కడా కనిపిస్తున్నాయి. ఇది ఆందోళన కలిగించే అంశం. ప్రతి చిన్నారి చదువుకునే హక్కును పరిరక్షించడం ద్వారా మాత్రమే సమాన అవకాశాల సమాజాన్ని నిర్మించగలం. ఈ నేపథ్యంలో బడి బాట కార్యక్రమం ప్రాధాన్యం మరింత పెరిగింది. ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, గ్రామ విద్యా కమిటీ సభ్యులు ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులను చైతన్యపరుస్తున్నారు. పాఠశాలల్లో ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం, నాణ్యమైన బోధన వంటి సౌకర్యాల గురించి వివరిస్తూ ప్రతి చిన్నారి బడిలో చేరేలా కృషి చేస్తున్నారు. చదువును మధ్యలోనే మానేసిన విద్యార్థులను తిరిగి విద్యా ప్రవాహంలోకి తీసుకురావడంలోనూ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. విద్య అనేది వ్యక్తిగత అభివృద్ధికే కాదు, సామాజిక మార్పుకు కూడా శక్తివంతమైన ఆయుధం. చదువుకున్న పిల్లలు రేపటి బాధ్యతగల పౌరులుగా ఎదిగి కుటుంబానికి, సమాజానికి, దేశానికి సేవ చేయగలరు. ఒక చిన్నారి విద్యావంతుడైతే ఒక కుటుంబం మారుతుంది; ఒక తరం చదువుకుంటే సమాజమే మారుతుంది. అందుకే ప్రతి ఇంటిలో ఒకే సందేశం ప్రతిధ్వనించాలి--- "పెద్దలు పనికి.. పిల్లలు బడికి." పిల్లల చేతిలో పనిముట్లు కాదు, పుస్తకాలు ఉండాలి. వారి భుజాలపై కుటుంబ భారాలు కాదు, కలలు ఉండాలి. ప్రతి చిన్నారి విద్యాభ్యాసం పూర్తి చేసి తన ఆశయాలను సాకారం చేసుకునే అవకాశం పొందినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది.

**చదువే పిల్లల హక్కు... విద్యే వారి భవిష్యత్తు.**

**ప్రతి చిన్నారి బడిబాట పట్టినప్పుడే సమాజం పురోగతి బాటలో నడుస్తుంది.**

**వ్యాసకర్త**

**కొంపెల్లి సాగర్, కరీంనగర్**



## ఘనంగా పద్మశాలీల ప్రతిభా పురస్కారాల మహోత్సవం



**కరీంనగర్, జూన్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలంగాణ పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గూడూరి శ్రీనివాస్, హ్యాండ్లూమ్ టెక్స్టైల్ చైర్మన్ దూడం వెంకటరమణ అన్నారు.కరీంనగర్ పద్మశాలి కళ్యాణమండపంలో పోపా ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, ఉద్యోగులకు పద్మ రత్న పురస్కారాలు అందజేశారు. విద్యార్థులు సోషల్ మీడియా, సినిమాలకు దూరంగా ఉండి కష్టపడి చదువులో రాణించాలని వారు సూచించారు. చేనేతకు నిధులు తీసుకురావడంలో కార్పొరేషన్ కృషి చేస్తుందని తెలిపారు.పోపా అధ్యక్షుడు పోలు సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రుల కృషి వృథా కాకుండా ప్రతిభా పురస్కారాలు విద్యార్థుల్లో స్ఫూర్తి నింపుతాయని అన్నారు. రాష్ట్రంలోనే కరీంనగర్ పోపా ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రిటైర్డ్ ఆర్డీవో కుందారపు మహేశ్వర్ దంపతులను ఘనంగా సత్కరించారు.జర్నలిస్టులకు పద్మ రత్న పురస్కారాలు మీడియా రంగంలో విశేష సేవలందిస్తున్న సీనియర్ జర్నలిస్టులు కొండ లక్ష్మణ్, మార్త ప్రకాష్‌లకు పద్మ రత్న పురస్కారాలను అందజేశారు. శాలువాతో సత్కరించి మెమొంటోలు ప్రదానం చేశారు.పద్మశాలీల ప్రతిభకు గుర్తింపుగా అందజేసిన ఈ పురస్కారాలు విద్యార్థులు, ఉద్యోగుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.

## దేవాలయాల అభివృద్ధికి గ్రామస్థుల సంకల్పం

**హుస్నాబాద్, జూన్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



అక్కన్నపేట మండలం నందారం గ్రామంలో ఆదివారం గ్రామ పెద్దలు, యువకులు, వివిధ వర్గాల ప్రతినిధులు సమావేశమై బొడ్రాయి, దుర్గమ్మ, హనుమాన్ దేవాలయాల అభివృద్ధిపై చర్చించారు.దేవాలయాల నిర్వహణ, నిర్మాణ పనులను సమర్థవంతంగా చేపట్టేందుకు కులాల ప్రాతిపదికన కమిటీ సభ్యులను నియమించారు. అనంతరం దుర్గమ్మ ఆలయ నిర్మాణానికి అనువైన స్థలాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకున్నారు. దేవాలయాల అభివృద్ధి గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలవాలని, సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ పనులను ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించారు. గ్రామ ప్రజలందరూ సహకరించి ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.గ్రామస్థుల సమిష్టి సంకల్పంతో దేవాలయాల అభివృద్ధి గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పెద్దలు పేర్కొన్నారు.

## రావుల చెరువు పనులపై మంత్రి శ్రీధర్ బాబు ఆకస్మిక తనిఖీ



**మంథని, జూన్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

: ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదివారం ఉదయం మంథని రావుల చెరువు అభివృద్ధి పనులను ఆకస్మికంగా పరిశీలించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, సత్వరమే పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల డ్రైనేజీ పనులను వెంటనే ప్రారంభించాలని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్‌కు సూచించారు.ఈ తనిఖీలో కౌన్సిలర్ మారుపాక నీహారిక, జంబోజు ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న, టిజీఆర్‌సి సలహాదారు శశిభూషణ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.రావుల చెరువు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు.

## ఫిట్ ఇండియా ఓపెన్ జిమ్ ప్రారంభం



**కరీంనగర్, జూన్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చిన ఫిట్ ఇండియా నినాదం స్ఫూర్తిగా కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలో ఓపెన్ జిమ్ అందుబాటులోకి వచ్చింది.నగరంలోని 12వ డివిజన్‌లో నాల్కో సీఎస్ఆర్ నిధులతో మలయప్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ జిమ్‌ను మేయర్ కొలగాని శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. ప్రజలు శారీరక శ్రమ అలవర్చుకుని ఆరోగ్యంగా ఉండాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ వేణు, మానేరు వాకర్స్ సంఘం సభ్యులు, మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.నగరంలో మరిన్ని ఆరోగ్య సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని ప్రజాప్రతినిధులు తెలిపారు.

## దేవాలయాల ప్రాముఖ్యత
# ఆధ్యాత్మికతకు నిలయాలు

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు దేవాలయాలు మూలస్తంభాలుగా నిలిచాయి. ఇవి కేవలం పూజా స్థలాలు మాత్రమే కాకుండా ఆధ్యాత్మికత, విద్య, సామాజిక ఐక్యతకు కేంద్రాలుగా కొనసాగుతున్నాయి. నేటి ఆధునిక యుగంలో కూడా దేవాలయాల ప్రాముఖ్యత ఏమాత్రం తగ్గలేదు. మానవ జీవితానికి ప్రశాంతతను, సానుకూల ఆలోచనలను అందించే పవిత్ర స్థలాలుగా ఇవి నిలుస్తున్నాయి. దేవుడు ఆలయంగా నివసించే స్థలం అనే అర్థంతో దేవాలయం అనే పదం ఏర్పడింది. గర్భగుడి, మండపం, ధ్వజస్తంభం, ప్రాకారాలు వంటి నిర్మాణ భాగాలకు ప్రత్యేక ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉంది. గర్భగుడిలో ప్రతిష్ఠించిన విగ్రహం ద్వారా దైవ శక్తి ప్రసరిస్తుందని విశ్వాసం. దేవాలయ సందర్శన మనసుకు ప్రశాంతతను అందిస్తుంది. గంట మోగించడం, మంత్రోచ్చారణలు వినడం, హారతిని దర్శించడం వంటి ఆచారాలు మనసును ఏకాగ్రతతో నింపుతాయి. దీనివల్ల భక్తిలో ఆత్మవిశ్వాసం పెరిగి సానుకూల ఆలోచనలు కలుగుతాయి. దేవాలయాలు సామాజిక ఐక్యతకు కూడా కేంద్రాలుగా నిలుస్తాయి. పండుగలు, ఉత్సవాలు, అన్నదాన కార్యక్రమాలు, భజనలు ప్రజలను ఒకచోట చేర్చి పరస్పర సహకార భావనను పెంపొందిస్తాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఇవి ప్రజా సమావేశాలకు, చర్చలకు ముఖ్య వేదికలుగా ఉంటాయి. భారతీయ కళలకు దేవాలయాలు నిలయాలుగా నిలిచాయి.



శిల్పకళ, వాస్తుకళ, సంగీతం, నృత్య సంప్రదాయాల పరిరక్షణలో ఇవి కీలక పాత్ర పోషించాయి. భరతనాట్యం, కూచిపూడి వంటి నృత్య కళలు దేవాలయ సంప్రదాయాల నుంచే అభివృద్ధి చెందాయి. దేవాలయ సందర్శన ద్వారా వినయం, భక్తి, క్రమశిక్షణ వంటి విలువలు పెరుగుతాయి. దేవుని సన్నిధిలో ప్రతి మనిషి సమానమనే భావన ఏర్పడుతుంది. ఇది మానవతా విలువలను బలోపేతం చేస్తుంది. దేవాలయాలు కేవలం పూజా స్థలాలు కాదు. అవి ఆధ్యాత్మికత, సంస్కృతి, సామాజిక ఐక్యత, మానసిక ప్రశాంతతకు నిలయాలు. వేగవంతమైన జీవితంలో దేవాలయ దర్శనం మనసుకు శాంతిని అందించడంతో పాటు మంచి విలువలను పెంపొందించేందుకు దోహదపడుతుంది. అందువల్ల ప్రతి ఒక్కరూ దేవాలయాల ప్రాముఖ్యతను గుర్తించి వాటి పరిరక్షణకు కృషి చేయాలి. దేవాలయాలను కాపాడటం అంటే సంస్కృతిని, ఆధ్యాత్మికతను, సమాజ ఐక్యతను కాపాడటమే.

వ్యాసకర్త
ఎం. వెంకటేశం
నీలగిరి ఎక్స్‌ప్రెస్ రిపోర్టర్



## బొల్లారం-సిరికొండ రోడ్డు విస్తరణకు శంకుస్థాపన



**వేములవాడ, జూన్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలో రహదారి అభివృద్ధికి ముందడుగు పడింది. బొల్లారం--సిరికొండ రోడ్డు విస్తరణ పనులకు రూ. 23 కోట్ల అంచనా వ్యయంతో శంకుస్థాపన జరిగింది. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల కనెక్టివిటీ పెంపు, ప్రయాణ సౌకర్యాల మెరుగుదల కోసం ఈ రోడ్డు విస్తరణ కీలకమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి వికాస్ రావు, వేములవాడ మాజీ పట్టణ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, బీజేపీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం కావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రక్తదానం ద్వారా సమాజానికి జీవదానం అందించవచ్చు - శ్రీనివాస్ రెడ్డి

**కరీంనగర్, జూన్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అన్ని దానాల్లోకెల్లా రక్తదానమే మిన్న అని తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ వ్యవస్థాపకుడు శ్రీనివాస్ రెడ్డి వూట్కూరి పేర్కొన్నారు. ఒక యూనిట్ రక్తం మరొకరి జీవితంలో కొత్త ఆశను నింపుతుందని, అందుకే రక్తదానం అత్యంత పవిత్రమైనదని ఆయన అన్నారు. ప్రస్తుతం సంస్థ ఆధ్వర్యంలో 40 వేల మందికి పైగా శ్రీనివాస మిత్రులు స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని తెలిపారు.




తలసేమియా చిన్నారులకు నిరంతరం రక్తం అందించడం, ప్రమాదాలు లేదా అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన ఇవ్వడం, యువతలో రక్తదానం పట్ల అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వివరించారు. ప్రతి ఆరోగ్యవంతుడు మూడు నెలలకోసారి రక్తదానం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మీరిచ్చే రక్తం మరొకరి జీవితంలో వెలుగులు నింపుతుంది అని ఆయన అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం కావలసిన వారు లేదా స్వచ్ఛందంగా రక్తదానం చేయదలచిన వారు తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ ప్రతినిధులను 8143538604 నంబర్‌లో సంప్రదించవచ్చు. రక్తదానం ద్వారా సమాజానికి జీవదానం అందించవచ్చని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు.

## ఏఆర్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌ను ఆకస్మిక తనిఖీ చేపట్టిన సీపీ గౌష్ ఆలం



**కరీంనగర్, జూన్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ సిటీ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం జిల్లా ఏఆర్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌తో పాటు ఆర్ఐ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది నామినల్ రోల్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన సీపీ, విధుల కేటాయింపులపై సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ప్రతి ఒక్కరికీ సమానంగా, పారదర్శకంగా విధులు కేటాయించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ శాఖలో అంతర్గత పరిపాలన, రికార్డుల నిర్వహణ అత్యంత కీలకమని, సిబ్బంది హాజరు, విధుల కేటాయింపుల్లో ఎలాంటి వ్యత్యాసాలు ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. విధుల్లో జవాబుదారీతనం లోపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూనే, శాంతిభద్రతల పరిరక్షణలో ఏఆర్ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న పరిపాలనా ఫైళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐలు రజినీకాంత్, జానిమియా, కిరణకుమార్, ఆర్ఎస్ఐలు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. విధుల్లో పారదర్శకత, జవాబుదారీతనం తప్పనిసరిగా ఉండాలని సీపీ గౌష్ ఆలం స్పష్టం చేశారు.

## చేపల వేటకు వెళ్ళి వ్యక్తి మృతి

**హుస్నాబాద్, జూన్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: సైదాపూర్ మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన గూల్ల శ్రీనివాస్ (45) చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో మునిగి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం, పంజరేవు గోడీశాల చెరువులో చేపలు పడుతుండగా వలకు చిక్కుకోవడంతో బయటపడలేక నీటిలో మునిగిపోయాడు. మృతుడి కుమారుడు మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చెరువులు, కాలువలు వంటి నీటి వనరుల వద్ద చేపలు పట్టే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని, ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని పోలీసులు సూచించారు. గ్రామంలో విషాదం నెలకొంది.

## రక్తదానం చేసి ప్రాణాలు కాపాడుదాం

- పిడిశెట్టి రాజు




**హుస్నాబాద్, జూన్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా కోహెడ మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజు చేసిన విశిష్ట సేవలను గుర్తించి ఎస్ఐ పుల్లెల అభిలాష్ సన్మానించారు. ఇప్పటివరకు 42 సార్లు స్వచ్ఛందంగా రక్తదానం చేసి, తన మిత్రులతో కలిసి 600 మందికి పైగా ప్రాణాలను కాపాడిన రాజు మెగా బ్లడ్ డోనర్‌గా గుర్తింపు పొందారు. కోవిడ్ సమయంలో వంద మందికి పైగా ప్లాస్మా అందించడంతో పాటు, ఉచిత ఆక్సిజన్ సదుపాయం కల్పించి ప్రాణ రక్షణలో కీలక పాత్ర పోషించారు. గత 14 సంవత్సరాలుగా 30 రక్తదాన శిబిరాలను నిర్వహించారు. తలసేమియా చిన్నారుల కోసం సామాజిక మాధ్యమాల ద్వారా 12 వేల మందికి పైగా ప్రజల్లో రక్తదానంపై అవగాహన కల్పించారు. ఆరోగ్యంగా ఉన్న 18--60 ఏళ్ల వయస్సు గల ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని రాజు పిలుపునిచ్చారు. ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే సూక్తిని ఆచరణలో చూపిస్తూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శైలజ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. రక్తదానం ద్వారా సమాజానికి జీవదానం అందించవచ్చని సందేశం ఇచ్చారు.

## రాఘవాపూర్ స్టేషన్‌లో మరిన్ని ట్రైన్లను నిలిపే సౌకర్యం కల్పించాలని డిమాండ్

**పాలకుర్తి, జూన్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: పెద్దపల్లి జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న రాఘవాపూర్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉన్నా సరిపడా రైళ్ల నిలుపుదల లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



ప్రస్తుతం ఉదయం 5 గంటలకు భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్, 6 గంటలకు సిర్పూర్--కాజీపేట రైలు మాత్రమే ఆగుతుండగా, తిరుగు ప్రయాణంలో రాత్రి 8:30 గంటలకు భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ నిలుస్తోంది. ఉదయం 6 తర్వాత ఒక్క రైలు కూడా ఆగకపోవడంతో పాలకుర్తి, కమాన్‌పూర్ మండలాల ప్రజలు రామగుండం లేదా పెద్దపల్లి స్టేషన్లకు వెళ్లాల్సి వస్తోంది. దీంతో సమయ భారంతో పాటు రవాణా ఖర్చులు పెరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాఘవాపూర్ స్టేషన్‌లో తెలంగాణ, బీదర్, కాగజ్‌నగర్ సూపర్‌ఫాస్ట్ ట్రైన్లకు నిలుపుదల కల్పిస్తే ప్రయాణికులకు సౌకర్యం పెరగడంతో పాటు రైల్వే శాఖకు ఆదాయం కూడా పెరుగుతుందని ప్రజలు అభిప్రాయపడ్డారు. అలాగే పెద్దపల్లి రైల్వే స్టేషన్‌లో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రతిరోజు ఆగేలా చూడాలని దక్షిణ మధ్య రైల్వే అధికారులను కోరుతున్నారు. ప్రయాణికుల వేడుకోలు -- రాఘవాపూర్ స్టేషన్‌లో మరిన్ని ట్రైన్లను నిలిపే సౌకర్యం కల్పించాలని డిమాండ్.

## యాదవ సంగం సమక్షంలో ఘనంగా పోచమ్మ బోనాలు



**గన్నేరువరం, జూన్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గన్నేరువరం మండలం మైలారం గ్రామంలో యాదవ సంగం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. డప్పు చప్పుల మధ్య శివాసత్తులు, పోతారాజుల విన్యాసాలతో భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. గ్రామమంతా భక్తి, ఉత్సాహ వాతావరణంలో పోచమ్మ బోనాలు జరిగాయి.

## వాసవి కపుల్స్ క్లబ్ సమక్షంలో గోమాత సేవ

**జూన్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆదివారం అమావాస్య సందర్భంగా వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో గోమాత సేవ ఘనంగా నిర్వహించారు. గోమాతకు ప్రత్యేక పూజలు చేసి, పచ్చి గడ్డి, పండ్లు, ఆహార పదార్థాలను



సమర్పించారు. భక్తులు తమ పితృదేవతల పేర్లతో గోమాతకు సేవలు సమర్పించి ఆశీర్వాదాలు పొందారు. క్లబ్ అధ్యక్షుడు జిల్లా జగదీష్ మాట్లాడుతూ హిందూ సంప్రదాయంలో గోమాతకు విశిష్ట స్థానం ఉందని, గోసేవ ద్వారా కుటుంబ శ్రేయస్సు, ఆరోగ్యం, ఐశ్వర్యం కలుగుతుందని తెలిపారు. సమాజంలో ధార్మిక చైతన్యం పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు సామ లక్ష్మణ్, బొడ్ల శ్రీరాములు, పోచమల విజయ్, పైడ శ్రీనివాస్, పొద్దుటూరి అవినాష్, ముప్ప రమేష్, గంప శ్రీనివాస్‌తో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గోమాత సేవతో గ్రామంలో భక్తి, ధార్మిక చైతన్యం ఉట్టిపడింది.

## విడాకుల కోసం ఐదేండ్లు పోరాడి.. మళ్లీ ఒక్కటై

**న్యూఢిల్లీ జూన్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కోర్టు రూమ్‌లో ఒక మహిళ తన చేతిలోని విడాకుల పత్రాలను చింపేసి, గుండెల నిండా భావోద్వేగంతో అక్కడే ఉన్న తన భర్త దగ్గరకు పరిగెత్తుకుంటూ వెళ్లి అతనిని కౌగలించుకోవడంతో ఆ జంట ఐదేండ్ల



విడాకుల పోరాటం సుఖాంతమైంది. 2020లో వివాహ బంధంతో ఒక్కటైన శిఖ, సౌరభ్‌ల మధ్య కొద్ది కాలానికే విభేదాలు చోటుచేసుకున్నాయి. దీంతో వీరిద్దరూ విడాకులకు సిద్ధపడి, కోర్టు మెట్లెక్కారు. కుమార్తెకు చట్టపరమైన మద్దతు అందించేందుకు శిఖ తండ్రి తన పొదుపు మొత్తాన్ని ఖర్చు చేశారు. అనుకోని విధంగా అతను గుండెపోటుకు గురయ్యారు.

## జనగణన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు పారితోషకం చెల్లించాలని డిమాండ్

**ఖానాపూర్, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జనగణన సర్వే మొదటి విడతలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు పారితోషకం వెంటనే చెల్లించాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఖానాపూర్ మండల శాఖ డిమాండ్ చేసింది.మండల అధ్యక్షుడు తంగళ్ళపల్లి గంగాధర్, ప్రధాన కార్యదర్శి మంత్రి రాజ్యం, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు చామకృష్ణ ప్రసాద్, ముఖ్య గోవింద నాయక్ ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ శిక్షణ కోసం హాజరైన మూడు రోజుల బత్యం ఇప్పటివరకు అందలేదని తెలిపారు. మండల తహసిల్దార్లు ఉపాధ్యాయులకు వెంటనే డ్యూటీ సర్టిఫికెట్లు జారీ చేసి, విధుల్లో పాల్గొన్న వారికి పారితోషకం చెల్లించేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మండల కార్యవర్గ సభ్యులు జాడ భీమలింగం, కడెం మండల అధ్యక్షుడు సన్నపురి బాలాజీ, ప్రధాన కార్యదర్శి రాజన్న, ఇతర సభ్యులు పాల్గొన్నారు.జనగణన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు వెంటనే పారితోషకం చెల్లించాలని సంఘం డిమాండ్ చేసింది.

## ఈ నెల 18న జిల్లా పర్యటనకు కల్వకుంట్ల కవిత



**కరీంనగర్, జూన్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఈనెల 18న తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో కరీంనగర్ నియోజకవర్గంలో జెండా పండుగతో పాటు రౌండ్ టేబుల్ సమావేశం జరగనుంది.జిల్లా బాధ్యులు గుంజపడుగు హరిప్రసాద్ తెలిపారు. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హాజరై ఉద్యమకారులు, మేధావులు, కవులు, కళాకారులతో సమాలోచనలు జరపనున్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, అస్తిత్వ పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలతో కలిసి చర్చలు జరగనున్నాయని ఆయన పేర్కొన్నారు.కవిత పర్యటనతో కరీంనగర్‌లో రాజకీయ వాతావరణం చురుగ్గా మారనుంది.

## 1969 తెలంగాణ ఉద్యమకారుల జిల్లా కమిటీ ఎన్నిక



**కరీంనగర్, జూన్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
1969 తెలంగాణ ఉద్యమకారుల సమావేశంలో ఆదివారం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా మోసం అండయ్య, గౌరవ సలహాదారులుగా తాటె మనోహర్, డా. డి. విద్యాసాగర్‌లను నియమించారు. జిల్లా అధ్యక్షుడిగా కత్తురోజు రాజమణి, జనరల్ సెక్రటరీగా కంకటి కనుకయ్య, కోశాధికారిగా సిరికొండ వెంకటేశం ఎన్నికయ్యారు.వైస్ ప్రెసిడెంట్లుగా ఎస్. సంపత్ కుమార్, ఊర్ల అంజలి, జాయింట్ సెక్రటరీలుగా చిందు మల్లయ్య, వంగల గణపతిరెడ్డి, జిల్లా ఆర్గనైజర్‌గా జి. కిషన్, కార్యవర్గ సభ్యుడిగా గుజ్జేటి లక్ష్మయ్య బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఉద్యమకారుల సంక్షేమం, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు చాటిచెప్పడం, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నిర్ణయించారు.నూతన కమిటీ సభ్యులు సంస్థ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తామని సంకల్పం వ్యక్తం చేశారు.

## కరాటే బెల్ట్ సర్టిఫికెట్అందిజేత




**దేవరకొండ జూన్ 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేసవి కరాటే శిక్షణ ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది . కరాటే శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ వి టి ,డిండి ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ రామారావు విచ్చేసి కరాటే విద్యార్థులకు సర్టిఫికెట్స్ బెల్టులు వారు అందించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు కరాటే నేర్చుకోవడం వలన మానసికంగా శారీరకంగా ఎంతో దృఢంగా ఉంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మాస్టర్ గోపి ,లక్పతి విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఐఎన్టీయూసీ నేత ప్రసాద్ జన్మదిన వేడుకలు



**ఆమనగల్లు, జూన్ 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్ ):**
ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్ జన్మదిన వేడుకలు ఆదివారం కల్వకుర్తి పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆయనను శాలువాతో సత్కరించి, కేకు తినిపించి శు భాకాంక్షలు తెలిపారు. ప్రసాద్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తు రాజకీయాల్లో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో బృంగి రత్నమాల ఆనంద్, బొచ్చు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 12 ఏళ్ల పాలనలో దేశ అభివృద్ధిలో కొత్త పుంతలు

**- బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ**



**ఆమనగల్లు, జూన్ 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఈనెల 10వ తేదీ నాటికి దేశానికి అత్యధిక కాలం 4,399 రోజుల పాటు ప్రధానిగా సేవలు అందించిన వ్యక్తిగా నరేంద్ర మోదీ రికార్డు సృష్టించారని బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ అన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ' నమో జెన్ జీ కాంక్లేవ్' సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగిన మోదీపై ఉన్న విశ్వాసంతో కాషాయ జెండాను ప్రజలు ఎగురవేస్తున్నారన్నారు. దేశ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా భావించి పరిపాలన అందిస్తున్నట్లు వెల్లడించారు. మోదీ 12 ఏళ్ల పాలనలో దేశం అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కిందన్నారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో అమలు చేస్తున్న ప్రజా సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో కార్యకర్తలు కీలకంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి, నమో యువ కాంక్లేవ్ జిల్లా కన్వీనర్ ధన్నోజు నరేష్ చారి, పార్లమెంట్ బీజేవైఎం కో-కన్వీనర్ రవి రాథోడ్, కల్వకుర్తి అసెంబ్లీ బీజేవైఎం కన్వీనర్ అనిల్, యువ నాయకుడు పద్మ ప్రశాంత్, ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షుడు నాగిళ్ల సందీప్, మహేష్, వెంకటేష్, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు చెయ్యాలని డిమాండ్

**ఖానాపూర్, జూన్ 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. సుప్రీం కోర్టు 2025లో ఇచ్చిన తీర్పు, అనంతరం 65 రివ్యూ పిటిషన్లు కొట్టివేయడంతో 2028 ఆగస్టు 31లోపు ఉపాధ్యాయులు తప్పనిసరిగా టెట్ పాస్ కావాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు తెలిపారు. తెలంగాణలో సుమారు 30 వేల మంది ఉపాధ్యాయులు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఏప్రిల్ 1, 2010కు ముందు నోటిఫికేషన్ ద్వారా నియమితులైన ఉపాధ్యాయులకు టెట్ అవసరం లేదని అప్పట్లో స్పష్టంగా పేర్కొన్నప్పటికీ, ఇప్పుడు అన్ని సబ్జెక్టులపై పరీక్షలు రాయాల్సిన పరిస్థితి అన్యాయమని వారు అభిప్రాయపడ్డారు. భాషా ఉపాధ్యాయులు, ఇతర సబ్జెక్టు ఉపాధ్యాయులు తమ బోధనకు సంబంధం లేని సబ్జెక్టులు చదవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్సీఈఆర్టీ, ఎస్‌ఎస్సీఈఆర్టీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఇప్పటికే అనేక ఆన్‌లైన్ శిక్షణలు అందిస్తున్నందున, టెట్ విధానం అసంబద్ధమని సంఘం పేర్కొంది. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా 2010 ఏప్రిల్ 1కు ముందు నియమితులైన ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రాన్ని ఒప్పించేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు టి. గంగాధర్, ప్రధాన కార్యదర్శి శ్యామకృష్ణ ప్రసాద్, సన్నపురి బాలాజీ, రాజన్న, రమేష్, బుక్కే గోవింద నాయక్, జాడ భీములింగం పాల్గొన్నారు.ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల ఉద్యోగ భద్రత కోసం టెట్ మినహాయింపు అవసరమని సంఘం స్పష్టం చేసింది.

## పాఠశాల శుభ్రతతో ప్రారంభం కానున్న నూతన విద్యా సంవత్సరం



**తూప్రాన్, జూన్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వేసవి సెలవులు ముగియడంతో రేపటి నుంచి పాఠశాలలు తిరిగి ప్రారంభం కానున్న నేపథ్యంలో తూప్రాన్ పట్టణంలోని నాలుగో వార్డ్ పుట్టకోట ప్రైమరీ స్కూల్‌లో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు.నాలుగో వార్డ్ కౌన్సిలర్ రాథోడ్ జైపాల్, 13వ వార్డ్ కౌన్సిలర్ చిలిమెల రాములు ఆధ్వర్యంలో కార్యకర్తలు, యువకులు తరగతి గదులను శుభ్రం చేసి చెత్త తొలగించారు. నీటితో శుభ్రపరిచి పాఠశాలను విద్యార్థుల కోసం సిద్ధం చేశారు.కౌన్సిలర్లు మాట్లాడుతూ కొత్త విద్యా సంవత్సరంలో విద్యార్థులు ప్రతిభ చూపుతూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, యూత్ సభ్యులు కొట్టాముల ఉపేందర్, నాని వెంకట్, అరకల మల్లేష్, చెలిమెల సతీష్, ప్రశాంత్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.పాఠశాల శుభ్రతతో కొత్త విద్యా సంవత్సరం ప్రారంభానికి సిద్ధమైంది.


## 'ఫీజులు ఫుల్లు.. చదువు నిల్లు!" -- నరేష్ దండు



**హైదరాబాద్, జూన్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలుగు రాష్ట్రాల్లో ప్రైవేట్ పాఠశాలలు విద్యా కేంద్రాలుగా కాకుండా లాభార్జన సంస్థలుగా మారాయని పర్యావరణ పరిరక్షణ సమితి చైర్మన్ నరేష్ దండు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.పిల్లల భవిష్యత్తు బాటలు వేయాల్సిన పాఠశాలలు సంపాదనే ధ్యేయంగా అడుగులు వేస్తున్నాయి. చదువును పక్కన పెట్టి ఏటా 20--30 శాతం ఫీజులు పెంచుతూ బ్రాండ్ క్రియేట్ చేసి ఖజానా నింపుకోవడమే లక్ష్యం అని ఆయన మండిపడ్డారు.తల్లిదండ్రులు పిల్లల చదువుపై శ్రద్ధ పెట్టాలని కోరితే, యాజమాన్యాలు "ఇంట్లో ఇద్దరే ఉంటే చదివించుకోలేరా?" అని ఎదురు ప్రశ్నలు వేస్తున్న ఉదంతాలను ఆయన వివరించారు. కొన్ని స్కూళ్లలో నాలుగో తరగతి ఫీజు రూ.1.20 లక్షలు, ఆరో తరగతి ఫీజు రూ.1 లక్ష వరకు వసూలు చేస్తున్నారని, పైగా ట్యూషన్ కోసం నెలకు రూ.3 వేల అదనంగా వసూలు చేస్తున్నారని ఆయన ఉదాహరణలు చూపించారు.

**గుర్తింపు లేని బడులు**
రాష్ట్రంలో దాదాపు 500 ప్రైవేట్ స్కూళ్లు గుర్తింపు లేకుండా నడుస్తున్నాయని, ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్‌లో ఇవి ఎక్కువగా ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తనిఖీల్లో బోగస్ సర్టిఫికెట్లు, రిజిస్టర్లలో తారుమారులు బయటపడినా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు."విద్య హక్కు కాదు, వ్యాపార వస్తువుగా మారింది. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని గుర్తింపు లేని స్కూళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో వేలాది పిల్లల భవిష్యత్తు అంధకారంలో పడుతుంది" అని నరేష్ దండు హెచ్చరించారు.

## అన్నాడీఎంకేను వీడిన నటి గౌతమి



**చెన్నై, జూన్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అసెంబ్లీ ఎన్నికల్లో అపజయం తర్వాత అన్నాడీఎంకే పార్టీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. పలువురు నాయకులు వరుసబెట్టి పార్టీని వీడుతున్నారు. తాజాగా ప్రముఖ నటి గౌతమి ఆ పార్టీని వీడారు. బరువైన హృదయంతో పార్టీ నుంచి బయటకు వస్తున్నట్టు ఆదివారం ప్రకటించారు.పార్టీ డిప్యూటీ ప్రచార కార్యదర్శి హోదాలో ఉన్న ఆమె, పార్టీ పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. ఈ మేరకు పార్టీ జనరల్ సెక్రటరీ పళనిస్వామికి రాజీనామా లేఖను పంపారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, తన సామాజిక సేవను కొనసాగించేందుకు గాను..పార్టీ నుంచి బయటకు వస్తున్నట్టు లేఖలో పేర్కొన్నారు.

## హెచ్‌ఎమ్‌టీ నగర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులకు శంకుస్థాపన



**నాచారం/హెచ్ఎమ్‌టీ నగర్, జూన్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఉప్పల్ నియోజకవర్గంలోని హెచ్ఎమ్‌టీ నగర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.దశాబ్దాలుగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం చూపుతూ, చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దే పనులకు శ్రీకారం చుట్టారు. ముఖ్యంగా దోమల బెడదతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఇకపై ఆ సమస్య ఉండదని ఆయన హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తూ, చెరువు సుందరీకరణతో ప్రాంతం అందంగా మారుతుందని అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో నాచారం మాజీ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్, రాష్ట్ర కార్మిక సంఘ నాయకులు వేముల మారయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేటి ప్రభుత్వ టీచర్లు

----------------------------


రాష్ట్రం వచ్చినా
రాజ్యం మారినా
తమ కొలువులో
మార్పు రాకున్నా
వ్యవస్థలో ఓదార్పు లేకున్నా
వివిధ అవస్థలు
విభిన్న సమస్యలతో
సతమతమవుతున్నా
ప్రభుత్వ విద్యా వ్యవస్థ
పటిష్టతకు పాటుపడుతున్న ప్రతిభాశాలురు
సర్కారు బడులను
సంరక్షిస్తున్న సైనికులు
-ఇంటింటికి తిరిగి
పెద్దలకు నచ్చజెప్పి
పిల్లల్ని అప్పజెపితే
చదువు గొప్పగా చెబుతామని
భరోసా ఇచ్చే
బాధ్యత గల బోధకులు
-సర్కారుపథకాలు పొంది కూడా
ప్రభుత్వ బడికి పంపితే
నామోషి అని భావించే
మనుషులకు
పోషకులకు
ఋషిలా హితబోధ చేసి
వారిని మెప్పించి
బాలలను రప్పించే
నిత్య కృషివలురు
-లో కాస్ట్ నో కాస్ట్ విధానంతో
అభ్యసన ప్రక్రియలు కావిస్తూ
ఫ్రీ లతో ఆధునిక బోధన
ఆచరిస్తూ
నైపుణ్యంగా
శిష్యుల నైపుణ్యాలను
వెలికి తీసే నిపుణులు
-సగటు,దిగువ సగటు స్థాయి
విద్యార్థులను
తమ ప్రతిభతో
ఎగువ సగటు స్థాయి
ప్రజ్ఞావంతులుగా మార్చుటకు
విద్యా యజ్ఞం చేసే
విజ్ఞాన బ్రహ్మలు
-పాఠ్యాంశాలతో పాటు
సహ పాఠ్యాంశాలు
విశ్వం లోని
విభిన్న అంశాలు నేర్పిస్తూ
సంశయాలను నివృత్తి చేసే
సదాశయ ప్రవృత్తి గల
సదాచార్యులు
-మండల స్థాయి నుండి
జాతీయ స్థాయి వరకు
అన్ని రకాల పోటీల్లో
ప్రైవేటుకు ధీటుగా
అభ్యాసకులకు
స్ఫూర్తి (Inspire)నిచ్చి
విజ్ఞాన ప్రదర్శనలలో
ప్రయోగాలను చేయించి
వారిని
ప్రయోజకులుగా తీర్చిదిద్దే
నవీన ప్రయోక్తలు
-డి ఏ లు రాకున్నా
పి ఆర్ సి లేకున్నా
హామీలను నమ్మినా
నిరాశ, నిస్పృహలు కమ్మినా
విద్యాదానం మరువని
ఉదాత్త హృదయులు
-తరగతి గదిలో
అపరిమిత అబ్జర్వేషన్లున్నా
బోధనేతర పనులు అప్పగించినా
మోస్ట్ అర్జెంటు
సందేశాలు వచ్చినా
ఎన్ని కాంప్లెక్సులు మారిన
ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్ లేకుండా
గురుతర బాధ్యత మరువని
గురుదేవులు
-వివిధ ఉత్సవాలను
వార్షికోత్సవాలను
ఉత్సాహంగా నిర్వహించుటకు
కథకులు, గాయకులు
కళాకారులు, నాట్యాచార్యులు
నిర్మాతలు,దర్శకులై
విజయవంతం చేసి
అధికారుల తల్లిదండ్రుల
మెప్పు పొందే
బహుముఖ ప్రజ్ఞాశాలురు

Ch. శ్రీనివాస్
ఉపాధ్యాయుడు
ZPHS కనుకుల
స్వగ్రామం : ఎలిగేడు

( ప్రభుత్వ పాఠశాలల ప్రగతి కొరకు పాటుపడుతున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు నూతన విద్యా సంవత్సర ప్రారంభ శుభాకాంక్షలు తెలియజేస్తూ సమర్పిస్తున్న కవితా కానుక



## ప్రజా సమస్యలపై నేరుగా ఎమ్మెల్యేతో మాట్లాడే అవకాశం




**ఆమనగల్లు, జూన్ 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ నెల 16న డయల్ యువర్ కల్వకుర్తి ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలు నేరుగా తమ సమస్యలను తెలిపేందుకు ఈ నెల 16 ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు 9849654353 నెంబర్ కు సంప్రదించగలరని కోరారు. ప్రజా సమస్యల కోసం నిర్వహిస్తున్న డయల్ యువర్ కల్వకుర్తి ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

## లక్ష్మీనరసింహ స్వామి దర్శించుకున్న తల్లోజు ఆచారి



**ఆమనగల్లు, జూన్ 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
బీజేపీ నేత, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి ఆయన సతీమణి ఆమనగల్లు మున్సిపల్ వైస్ ఛైర్ పర్సన్ తల్లోజు గీత ఆచారి తో కలిసి కుటుంబ సమేతంగా ఆదివారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద పండితుల ఆశీర్వచనాలు పొందారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, సిబ్బంది ఘన స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేయగా, వారికి తల్లోజు ఆచారి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఆచారి తెలిపారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ దర్శనం విశేషంగా నిలిచింది.

## చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ



**ఆమనగల్లు, జూన్ 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల్ తదితర ప్రాంతాలలో చిరు వ్యాపారమే జీవనాధారంగా కుటుంబాలను పోషించుకుంటున్న చిరు వ్యాపారులకు ఎండకు, వానకు రక్షణగా ఉంటుందని ఉద్దేశ్యంతో ఉచితంగా గొడుగులు అందజేయడం జరుగుతుందని ఉన్నతి ఉ శిక్ష ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఆదివారం ఆయా మండలాల చిరు వ్యాపారులకు గొడుగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. వర్షాకాలంలో వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కోకుండా సహాయపడాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా స్వయం ఉపాధి, చిరు వ్యాపారులకు అండగా ఉంటామని పేర్కొన్నారు. లబ్ధిదారులు ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సెక్రటరీ బండి రఘుపతి, సభ్యులు వంకురి శ్రీరామ్, వస్పుల రమేష్, మల్లేష్, ఇంజమూరి యాదగిరి, శివ, గణేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పాలన మారినా సమస్య మారలేదు


**లింగారెడ్డి గూడలో డ్రైనేజీ సమస్య**



**ఫరూక్‌నగర్, జూన్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఫరూక్‌నగర్ మండలంలోని లింగారెడ్డి గూడ గ్రామంలో డ్రైనేజీ సమస్య ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది.పాత నేషనల్ హైవే రహదారి పక్కన గల మస్జీదు, మదర్సా సమీపంలో షాద్‌నగర్ వైపు నుంచి వచ్చే అండర్‌గ్రౌండ్ మురుగు కాలువ నిలిచిపోవడంతో దుర్వాసన వ్యాపిస్తోంది. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో మురికి నీరు నిల్వ ఉండి దోమలు పెరిగి, గ్రామ ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు."పాలన మారినా సమస్య మారలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురికి నీరు రాకుండా శాశ్వత పరిష్కారం చూపాలి" అని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు.

## గుంటి మల్లన్న స్వామి దేవాలయానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి విరాళం

**ధ్వజస్తంభం, విగ్రహాల ప్రతిష్ఠకు రూ.3.50 లక్షల సహాయం**



**నందిగామ, జూన్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బండోనిగూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన గుంటి మల్లన్న స్వామి దేవాలయానికి ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి విశేష సహకారం అందించారు.దేవాలయంలో ధ్వజస్తంభం ఏర్పాటు, విగ్రహాల ప్రతిష్ఠాపన కోసం ఆయన రూ. 3. 50 లక్షలు వెచ్చించి అవసరమైన సామగ్రిని అందజేశారు. ఈ సహకారంతో ఆలయ అభివృద్ధి సాధ్యమవుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ నెల 17వ తేదీన జరగనున్న దేవాలయ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని గ్రామస్తులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని ఆహ్వానించారు.కార్యక్రమంలో బండ మల్లేష్, బండ శ్రీను, బండ రవి, బండ నర్సిమ, బండ కుమార్, జక్కం శ్రీశైలం, జాలగూడెం శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డంతా గుంతల మయం.. చినుకు పడితే రోడ్డంతా చిత్తడే



**ఆమనగల్లు, జూన్ 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
చిన్నపాటి వర్షాలకే రోడ్డంతా చిత్తడిగా మారుతుంది. అసలే ఇరుకైన రోడ్డు, ఆపై వర్షాలు కురిస్తే రోడ్డుపై నడవాలంటే స్థానికులు జంకుతున్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ 12వ వార్డు శాంతినగర్ కాలనీలో ఈ దుస్థితి నెలకొంది. ప్రభుత్వాలు, పాలక వర్గాలు మారినా ఈ రోడ్డు పరిస్థితి మారడం లేదు.. అభివృద్ధి జరగడం లేదు. నల్లాలబాయి నుంచి మాడుగుల వెళ్ళే రోడ్డు వరకు రోడ్డు గుంతలమయంగా మారడంతో కాలనీ వాసులకు తీవ్రమైన అవస్థలకు గురవుతున్నారు. చిన్నపాటి వర్షాలు కురిస్తే వాహనాలు తిరిగితే పక్క నుంచి వస్తున్న వ్యక్తులపై నీళ్లు పడుతున్నాయి. గుంతల మయంగా మారిన ఈ రోడ్డును మరమ్మతు చేయాలని గతంలో కాలనీ ప్రజలు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకున్నా ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. దీంతో శాంతినగర్ కాలనీ వాసులు ఆందోళన లోనవుతున్నారు. గత కొన్ని సంవత్సరాల నుంచి ఇదే పరిస్థితి కొనసాగుతుందని. మున్సిపల్ పాలకవర్గం మారిన రోడ్డు మాత్రం బాగుపడడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు గుంతలమయంగా ఉండడంతోపాటు చిన్నపాటి వర్షానికే చిత్తడిగా మారడంతో స్థానికులు నిత్యం పడరాని పాట్లు పడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి రోడ్డు మరమ్మతు పనులను చేపట్టి ప్రజల సమస్యలను తీర్చాలని స్థానికులు కోరుతున్నారు.

## ఎలిగేడు లో నూతన పోలీస్ స్టేషన్ స్థల పరిశీలన

**ప్రజలకు చేరువలో భద్రతా సేవలు**

**- ప్రభుత్వ విప్ విజయరమణారావు**



**ఎలిగేడు, జూన్ 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎలిగేడు మండలంలో నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటు కోసం ప్రతిపాదించిన స్థలాన్ని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు ఆదివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ, ప్రజలకు మరింత మెరుగైన భద్రతా సేవలు అందించేందుకు నూతన పోలీస్ స్టేషన్ అత్యవసరమని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ నిర్మాణానికి అనువైన స్థలాలపై సమగ్ర నివేదికను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొత్త పోలీస్ స్టేషన్ ఏర్పాటుతో ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువవుతాయని, శాంతిభద్రతల పరిరక్షణలో ఇది కీలకంగా ఉపయోగపడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాశ్ రావు, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య, పలు గ్రామాల సర్పంచులు, పోలీస్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బిజినెస్

## ధరలు పెంచిన బీఎండబ్ల్యూ



ప్రముఖ లగ్జరీ కార్ల తయారీ సంస్థ బీఎండబ్ల్యూ గ్రూప్ ఇండియా.. తన బీఎండబ్ల్యూ, మినీ బ్రాండ్‌ల వాహనాల ధరలను 2 శాతం వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ ధరల పెంపు జులై 1 నుంచి అమల్లోకి రానుంది. దేశీయంగా తయారయ్యే మోడళ్లతో పాటు, దిగుమతి అయ్యే వాహనాలకు కూడా ఈ ధరల పెంపు వర్తిస్తుంది. రూపాయి విలువ పడిపోవడం, రవాణా, లాజిస్టిక్స్ ఖర్చులు పెరగడమే ఈ నిర్ణయానికి కారణాలని కంపెనీ తెలిపింది. ప్రీమియం నాణ్యతను కొనసాగించడానికే ఈ ధరల సవరణ అవసరమైందని బీఎండబ్ల్యూ గ్రూప్ ఇండియా ప్రెసిడెంట్, సీఈఓ హర్దీప్ సింగ్ బ్రార్ పేర్కొన్నారు.

## రియల్‌మీ నార్జో డేస్ సేల్: 5జీ ఫోన్లపై భారీ తగ్గింపు!




తక్కువ ధరలో 5జీ స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేయాలనుకునే వారికి రియల్‌మీ శుభవార్త అందించింది. నార్జో డేస్ సేల్‌లో భాగంగా నార్జో సిరీస్‌కు చెందిన పలు 5జీ మొబైళ్లపై భారీ తగ్గింపు ప్రకటించింది. ప్రముఖ ఈ-కామర్స్ వెబ్‌సైట్ అమెజాన్‌లో జూన్ 16వ తేదీ వరకు ఈ ఆఫర్ అందుబాటులో ఉండనుంది. Narzo 100 lite 5G, Narzo Power 5G, Narzo 90x 5G వంటి మోడళ్లపై గణనీయమైన డిస్కౌంట్లు లభిస్తున్నాయి. Narzo 100 lite 5G అసలు ధర రూ.27,999 కాగా, ఆఫర్‌లో రూ.15,249కే లభిస్తోంది.

## హైదరాబాద్, విజయవాడలో గోల్డ్ రేట్ తులం ఎంతుందంటే.

బంగారం, వెండి ధరలు రికార్డు స్థాయికి చేరుకున్న విషయం తెలిసిందే. భారీగా పెరిగిన తర్వాత పసిడి, వెండి ధరలు క్రమంగా దిగివస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలు, డిమాండ్ తో గతంలో ఎన్నడూ లేని విధంగా పది గ్రాములు లక్షా 70 వేల వరకు పెరిగింది. ప్రస్తుతం లక్షా 49 వేల వరకు ఉంది. పెరిగిన అనంతరం ధరలు తగ్గుతూ వస్తున్నాయి. మూడు వారాల్లో తులం బంగారంపై దాదాపు 10 వేల వరకు ధర తగ్గింది. ముమ్ముందు ధరలు మరింత తగ్గే అవకాశం ఉందని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో ఆదివారం గోల్డ్, సిల్వర్ రేట్లు స్థిరంగా కొనసాగాయి. పలు వెబ్‌సైట్ల ఆధారంగా.. ఆదివారం (జూన్ 14, 2026 ) ఉదయం ఆరు గంటల వరకు నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా బంగారం, వెండి ధరలు ఈ కింది విధంగా ఉన్నాయి.

24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములు రూ.1,49,080 గా ఉంది.

22 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములు రూ.1,36,650 గా ఉంది.



వెండి కిలోపై రూ.100 మేర తగ్గి రూ.2,60,000 లుగా ఉంది.

**అయితే.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.**

**ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా..**

హైదరాబాద్‌లో గోల్డ్ 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,49,080, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,36,650 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,70,000 ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,49,080, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,36,650 ఉంది. వెండి కిలో ధర రూ.2,70,000 ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,49,230, 22 క్యారెట్ల ధర రూ.1,36,800 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,60,000 ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,49,080, 22 క్యారెట్ల ధర రూ.1,36,800 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,60,000 లుగా ఉంది.

చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.151,200, 22 క్యారెట్ల ధర రూ.1,38,600 ఉంది. వెండి కిలో ధర రూ.2,70,000 ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,49,080, 22 క్యారెట్ల ధర రూ.1,36,650 ఉంది. వెండి కిలో ధర రూ.2,60,000 లుగా ఉంది.

## రష్యా చమురు దిగుమతుల్లో రెండో స్థానంలో భారత్

మధ్యప్రాచ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం ఏర్పడినప్పటికీ, భారత ప్రభుత్వం ముందుచూపుతో ఈ సంక్షోభం నుంచి బయటపడింది. తాజాగా వెలువడిన గణాంకాల ప్రకారం, మే నెలలో రష్యా నుంచి ముడి చమురును కొనుగోలు చేసే దేశాలలో భారతదేశం ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద దేశంగా అవతరించింది. సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ ఎయిర్ నివేదిక ప్రకారం, మే నెలలో భారత్ రష్యా నుంచి సుమారు 5.8 బిలియన్ యూరోల (6.7 బిలియన్ డాలర్ల) విలువైన రష్యన్ చమురును దిగుమతి చేసుకుంది. ఇందులో 83 శాతం ముడి చమురు వాటా ఉంది.



## ఫిఫా వరల్డ్ కప్.. 2-0తో టర్కీని చిత్తు చేసిన ఆస్ట్రేలియా!

# స్పోర్ట్స్


ఫిఫా వరల్డ్ కప్ 2026 టోర్నమెంట్‌లో ఆస్ట్రేలియా జట్టు శుభారంభం చేసింది. కెనడాలోని వాంకోవర్ వేదికగా జరిగిన గ్రూప్-డి ఓపెనింగ్ మ్యాచ్‌లో టర్కీపై 2-0 తేడాతో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. దాదాపు 24 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ప్రపంచకప్ బరిలోకి దిగిన టర్కీ జట్టుకు ఆస్ట్రేలియా యువ ఆటగాళ్లు గట్టి షాక్ ఇచ్చారు. మ్యాచ్ ప్రారంభమైన 27వ నిమిషంలోనే ఆస్ట్రేలియా యువ ఫార్వర్డ్ ఆటగాడు నెస్టోరీ ఇరాన్‌కుందా అద్భుతమైన కౌంటర్ ఎటాకింగ్ గోల్‌తో జట్టుకు 1-0 ఆధిక్యాన్ని అందించాడు. ఈ అద్భుత గోల్‌తో ప్రపంచకప్ చరిత్రలో ఆస్ట్రేలియా తరఫున గోల్ చేసిన అతి పిన్న వయస్కుడిగా ఇరాన్‌కుందా సరికొత్త రికార్డు సృష్టించాడు.ఆ తర్వాత టర్కీ ఆటగాళ్లు మ్యాచ్‌ను డ్రా చేయడానికి తీవ్రంగా శ్రమించినప్పటికీ ఆస్ట్రేలియా డిఫెన్స్ దాన్ని తిప్పికొట్టింది. ముఖ్యంగా 75వ నిమిషంలో మిడ్‌ఫీల్డర్ కానర్ మెట్‌కాఫ్ బాక్స్ వెలుపల నుండి ఒక అద్భుతమైన లో-షాట్‌తో రెండో గోల్ కొట్టి ఆస్ట్రేలియా విజయాన్ని పూర్తిగా ఖాయం చేశాడు. ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 22 ఏళ్ల యువ గోల్‌కీపర్ పాట్రిక్ బీచ్ అసాధారణ ప్రదర్శనతో అందరినీ



ఆకట్టుకున్నాడు. టర్కీ జట్టు చేసిన పలు ప్రమాదకరమైన గోల్ ప్రయత్నాలను సమర్థవంతంగా అడ్డుకుని క్లీన్ షీట్ సాధించడంలో అతడు కీలక పాత్ర పోషించాడు. ఈ ఘన విజయంతో ఆస్ట్రేలియా జట్టు గ్రూప్-డి లో 3 పాయింట్లతో టోర్నీని ఉత్సాహంగా ప్రారంభించింది. ప్రస్తుతం ఈ గ్రూప్‌లో పరాగ్వేపై 4-1తో గెలిచిన అమెరికా జట్టు అగ్రస్థానంలో ఉండగా, ఆస్ట్రేలియా రెండో స్థానంలో కొనసాగుతోంది.

## ధీరజ్, కుంకుమ్ పసిడి గురి..

### షాక్ తిన్న కొరియా ఆర్చర్లు..!





అంతర్జాతీయ వేదికపై భారత ఆర్చర్లు అదరగొట్టారు. ప్రతిష్ఠాత్మక వరల్డ్‌కప్ ఆర్చరీలో ధీరజ్ బొమ్మదేవర, కుంకుమ్ మొహెద్ పసిడి గురితో దేశం గర్వించేలా చేశారు. ఆదివారం జరిగిన రికర్వ్ మిక్స్‌డ్ ఫైనల్లో దక్షిణ కొరియా జంటకు షాకిచ్చిన ధీరజ్, 17 ఏళ్ల కుంకుమ్ స్వర్ణ పతకంతో మెరిశారు. దాంతో, ఒలింపిక్ ఛాంపియన్ అయిన కొరియా ఆర్చర్లు వెండితో సరిపెట్టుకున్నారు.అంటల్యాలో జరిగిన వరల్డ్ కప్ ఆర్చరీలో భారత పతకం ఆశలు మోసిన ధీరజ్ బొమ్మదేవర, కుంకుమ్ మొహెద్ ఫైనల్లో చెలరేగిపోయారు. ఒలింపిక్ విజేతలైన కొరియా జంట కిమ్ జె డియోక్ -- ఒహ్ ఎ జిన్‌ను మట్టికరిపించారు. రికర్వ్ మిక్స్‌డ్ ఆర్చరీలో 5-1(37-36, 37-36, 39-39)తో ప్రత్యర్థిని నిలువరించి దేశానికి గోల్డ్ మెడల్ సాధించారు.రెండు నెలల వ్యవధిలో కొరియా జంటపై భారత ఆర్చర్లకు ఇది రెండో విజయం. ఆసియా క్రీడల్లో దీపికా కుమారి, కుంకుమ్ మొహెద్, అంకిత భకత్‌లతో కూడిన భారత త్రయం హోరాహోరీ పోరులో కొరియా ఆర్చర్లను చిత్తు చేసింది.

## కామన్‌వెల్త్ స్క్వాడ్‌లో నీరజ్ చోప్రా..

### గురిందర్వర్ సింగ్‌కూ చోటు..!

భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా కామన్‌వెల్త్ క్రీడలకు ఎంపికయ్యాడు. దోహా డైమండ్ లీగ్‌కు దూరమైన నీరజ్‌ను భారత అథ్లెటిక్స్ సమాఖ్య ఈ మెగా ఈవెంట్‌కు తీసుకుంది. ప్రస్తుతం వెన్ను గాయం నుంచి కోలుకుంటున్న చోప్రాపై భారీ అంచనాలే ఉన్నాయి. జూలై 23 నుంచి మొదలయ్యే కామన్‌వెల్త్ క్రీడల కోసం ఆదివారం 32 మందితో కూడిన అథ్లెటిక్స్ బృందాన్ని ప్రకటించింది ఏఎఫ్ఐ.ప్రతిష్ఠాత్మక కామన్‌వెల్త్ క్రీడలే లక్ష్యంగా ఫిట్‌నెస్ మెరగుపరచుకుంటున్న నీరజ్ చోప్రాకు స్క్వాడ్‌లో దక్కింది. ప్రస్తుతం స్విట్జర్‌లాండ్‌లో ఉన్న ఈ జావెలిన్ త్రోయర్‌తో పాటు 32 మంది స్క్వాడ్‌లోకి ఎంపికయ్యారు. ఇటీవలే 100 మీటర్ల పరుగులో జాతీయ రికార్డు బద్దలు కొట్టిన గురిందర్వీర్ సింగ్, 200 మీటర్లతో రాణించిన అనిమేశ్ కుజుర్‌లు పతక వేటకు సిద్ధమవుతున్నారు.




కామన్‌వెల్త్ గేమ్స్ అథ్లెటిక్స్ స్క్వాడ్
గురిందర్వీర్ సింగ్ -- 100 మీటర్లు
అనిమేశ్ కుమార్ -- 200 మీటర్లు
గుల్వీర్ సింగ్ -- 5000 మీటర్లు 10000 మీటర్లు
తేజస్ అశోక్ షిర్సే -- 110 మీటర్ల హర్డిల్స్
యశస్ పి- 400 మీటర్ల హర్డిల్స్
సంతోష్ కుమార్ తమిలసరన్ -- 400 మీటర్ల హర్డిల్స్
సర్వేశ్ అనిల్ కుషార, ఆదర్శ్ రామ్ జే, పూజ -- హై జంప్
దేవ్ మీనా -- పోల్ వాల్ట్

శ్రీ శంకర్ ఎమ్, లోకేశ్ సత్యనాథన్ -- లాంగ్ జంప్
ప్రవీణ్ ఛిత్రవేల్, సెల్వా ప్రభు -- ట్రిపుల్ జంప్
సమర్దీప్ సింగ్, తేజిందర్‌పాల్, మన్‌ప్రీత్ కౌర్ -- షాట్ పుట్
నీరజ్ చోప్రా, రోహిత్ యాదవ్, యశ్ వీర్ సింగ్ -- జావెలిన్ త్రో

తేజస్విన్ శంకర్ -- డెకాథ్లాన్ హై జంప్
పరుల్ చౌదరీ -- 3000 మీటర్ల స్టీపుల్ ఛేజ్ 5000 మీటర్లు
సీమా పూనియా, నిధి రాణి -- డిస్కస్ త్రో
రవీనా, ప్రియాంక -- 10000 మీ రేస్ వాక్